ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 12, మార్చి 2024 16 పేజీలు

నాలుగున్నర లక్షల మందికి..

ఇందిరమ్మ ఇండ్లు

రామయ్య ఆశీస్సులతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి/భద్రాచలం, మార్చి 11 - ప్రభాతవార్త:

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ పేద మహిళ పేరున వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు... చెప్పిన మాట ప్రకారం నిరుపేద బడుగు బలహీన, మైనార్టీ ప్రజల ఆశలు, కలలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా భద్రాద్రి గడ్డపై అడుగు పెట్టిన ఆయన సోమవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న తర్వాత ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవ సభలో జిల్లా ప్రజలను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

దేశంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే...

-బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

-మణుగూరు వేదికగా పార్లమెంటు ఎన్నికల శంఖారావం

-రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11 :

2వ పేజీలో...

సీఎం పర్యటనలో గాయపడ్డ భద్రాచలం ఏఎస్పీ

-హైద్రాబాద్ ఆసుపత్రికి తరలింపు

16వ పేజీలో...

- రూ.22,500 కోట్ల బడ్జెట్ కేటాయింపు
- పదేళ్ల కేసీఆర్ పాలనను బొందపెట్టి మరలా ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాం
- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల మనస్సులో ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీయే ఉంటుంది
- భద్రాద్రి రామాలయ అభివృద్ధికి రూ.180 కోట్లతో కార్యాచరణ అమలుకు అంగీకారం
- ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తాం
- ఇచ్చిన మాట ప్రకారమే కట్టుబడి ఉన్నాం...
- విలేఖరులకు కూడా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తాం...
- ప్రజల సాక్షిగా సీఎం హామీ
- పేదల ఆరోగం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షలు
- ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు విజయవంతంగా అమలవుతున్నాయి
- పేదవారి కలలపై కేసీఆర్ ఓట్ల వ్యాపారం చేశాడు
- మీరు ఇళ్లు కట్టించిన గ్రామాల్లో ఓట్లు అడగండి...
- ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం
- మాటలకే పరిమితమయ్యారు... చేతల్లో చేసి చూపించలేకపోయారు
- కేసీఆర్, మోడీ ప్రభుత్వ పాలనపై సీఎం గరంగరం
- మద్దతు ధర ఇవ్వలేకనే రైతులపై తూటాలు పేల్చిన మోడీ
- ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు అన్నారు... మోడీ గారు ఎన్ని కోట్ల మందికి ఉద్యోగాలు ఇచ్చారు.?
- భద్రాచలం రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సీఎం

రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి/భద్రాచలం, మార్చి 11 -

ప్రభాతవార్త:

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ పేద మహిళ పేరున వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు... చెప్పిన మాట ప్రకారం నిరుపేద బడుగు బలహీన, మైనార్టీ ప్రజల ఆశలు, కలలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా భద్రాద్రి గడ్డపై అడుగు పెట్టిన ఆయన సోమవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న తర్వాత ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవ సభలో జిల్లా ప్రజలను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

భద్రాచలం పట్టణ చరిత్రలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి ఏదైనా ఉంది అంటే అది మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మన నిధులు, మన నియామకాలు మనకే అని చెప్పి పాలనలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని, గొప్పలు చెప్పుకుంటూ రెండుసార్లు ఎన్నికల్లో గెలిచి తన ఫామ్‌హౌస్‌లు, ఇతరత్రా తన ఖర్చులు, తన కుటుంబం బాగుపడాలనే చూసుకున్నాడు తప్ప నిరుపేద ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. కేసీఆర్ పాలనలోకి వచ్చి డబ్బా ఇళ్ల వద్ద డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కావాలని, కొడుకు, కోడలు, పండక్కి కూతురు, అల్లుడు వస్తే ఎక్కడుంటారని, గొర్రె, మేక పిల్లలు ఎక్కడ కడతారని యద్దేవ చేసి డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ఇస్తానని లాంఛనంగా ప్రారంభించిన కేసీఆర్.. కేవలం గులాబీ చొక్కాలు తొడుక్కున్న వారికి మాత్రమే ఇళ్లు ఇచ్చారని, అసలైన అర్హులైన నిరుపేదలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, దీనికోసం రూ.22,500 కోట్ల నిధులను కూడా వెచ్చించామన్నారు. ప్రతీ పేద మహిళ పేరున ఇంటిని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గత యూపీఏ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన మహిళలకు వారి పేరున పట్టాలు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించామని అన్నారు., పేదవారి కలలపై కేసీఆర్ ఓట్ల వ్యాపారం చేశాడని ఆరోపించారు. భద్రాద్రి రామయ్య పాదాల చెంతన తొలిసారిగా పేదవారికి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇల్లు లేక, కిరాయి ఇళ్లలో ఉన్న వారు కేసీఆర్‌ను నమ్మి ఓట్లు వేస్తే అలాంటి అర్హులైన నిరుపేదలకు ఇళ్లు ఇవ్వకుండా తమ పార్టీ అనుచరులు, జెండాలు పట్టిన వారికే ఇళ్లు ఇచ్చి అందరిని మోసం చేశాడన్నారు. ఎంతో నమ్మకంతో ప్రజలు కేసీఆర్‌ను గెలిపిస్తే అందరిని నట్టేట ముంచాడని ఆరోపించారు. పదేళ్ల పాలనతో విస్తు చెందిన ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని బొందపెట్టి మరలా ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. మొదటి నుంచి జిల్లా ప్రజలు కేసీఆర్‌ని నమ్మలేదని, ఆయన మాటలకు ప్రజలు లొంగలేదని గుర్తు చేశారు. అందుకు నిదర్శనమే 2014లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ఒక్క సీటు, 2018లో జరిగిన ఎన్నికల్లో కూడా టీఆర్ఎస్‌కు ఒక్క సీటు, మరలా 2023లో జరిగిన ఎన్నికల్లో కూడా కేవలం ఒక్కసీటే ఇచ్చారని, ఇది ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న నమ్మకమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల మనస్సులో ఎప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని రుజువైందని అన్నారు. భద్రాచలం వరద ఉధృతి నుంచి కాపాడేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.500 కోట్లకు పైచిలుకు డబ్బులు మంజూరు చేసి నిర్మాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతీ శాసనసభ నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తామని, ఆడబిడ్డలను ఉచితంగా రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పైసా ఖర్చు లేకుండా ఉచితంగా బస్సు ప్రయాణాన్ని అందిస్తున్నామని, ఇప్పటి వరకుఏ ప్రభుత్వం కూడా చేయలేదని అన్నారు. ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం చేయడానికి సముచిత స్థానం కల్పించామని, పేదలకు వైద్యం అందక సర్కార దవాఖానకు, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి మరలా తిరిగి ఇంటికొస్తారో లేదో అన్న భయంలో ఇన్ని రోజులు ప్రజలు ఉన్నారని, వారి ఆరోగ్యం కోసం, మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు మంజూరు చేయడం జరిగిందన్నారు. నాడ ఆడబిడ్డల కష్టాన్ని చూసిన సోనియమ్మ దీపం పథకం కింద రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరిగిందని, ఆ తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం, మోడీ ప్రభుత్వం కలిసి సిండర్‌ను రూ.1200కు పెంచారని, లీటర్ పెట్రోల్ రూ.55 ఉంటే దాన్ని రూ.110కి పెంచారని, లీటర్ డీజిల్ రూ.50 ఉంటే దాన్ని రూ.100కు పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపారన్నారు. ఇవన్నీ చూసి ఆడబిడ్డలకు రూ.500కే గ్యాస్ ఇవ్వాలని నిర్ణయించుకొని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, చెప్పిన విధంగానే తాము అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోపే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చే పథకాన్ని కూడా ప్రారంభించుకున్నామన్నారు. నేను ఈ ప్రాంతానికి పాదయాత్రగా వచ్చినప్పుడు ప్రజలు విన్నవించిన విధంగా ప్రతీ కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్‌ను అందిస్తున్నామని, ప్రజల విన్నపాలను విని ఈ ఆలోచన చేసుకున్నానని, ప్రతీ ఒక్కరికి రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంట్ ఇస్తున్నామన్నారు. నిరుపేద కుటుంబాల్లో విద్యుత్ వెలుగులు నింపడమే మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. పేదలు ఆత్మగౌరవంగా బ్రతికే కార్యక్రమాన్ని మీ అందరి ముందు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఏ పథకాన్ని ప్రారంభించినా దాన్ని పూర్తి అయ్యేంత వరకు అమలు చేయడమే మా ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు.

- కేసీఆర్, మోడీలు వారు ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లో ఓట్లు అడగాలి...

2014 ఎన్నికలకు ముందు డబ్బా ఇళ్లు వద్దు... డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ముద్దు... కొడుకు కోడలు, పండుగ రోజు బిడ్డ, అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు.. గొర్రె, మేక పిల్లలు ఎక్కడ కట్టేస్తారంటూ ఇంటిపైన పేదలకు ఉండే కలలపైన కేసీఆర్ వ్యాపారం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడినడ విమర్శించారు. సొంత ఇల్లు లేక, కిరాయి కట్టలేక గుడిసెల్లోనే, వేరే ఇళ్లలోనే ఉన్న పేదలు కేసీఆర్ ఏదో చేస్తారని ఆశించిన ప్రజల నమ్మకాలను నట్టేట ముంచాడని అన్నారు. ఒక్కసారి కాదు చెప్పిన కథే చెప్పి సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, రెండుసార్లు అసెంబ్లీ, ఎంపీ ఎన్నికలలో కూడా చెప్పి పదేళ్ల పాటు పరిపాలన చేసి అంతా దోచుకున్నాడని అన్నారు. మూడోసారి కూడా ఇదే అస్త్రాన్ని ప్రయోగిస్తే ప్రజలు మరీ తెలివిగా తమ ఓట్ల ద్వారా తీర్పును చెప్పి అందలం ఎక్కాలని అనుకున్న కేసీఆర్‌ను మూలన కూర్చోబెట్టారన్నారు. కేసీఆర్ పాలనతో విస్తు చెంది తగిన బుద్ధి చెప్పారని, మరలా ఇందిరమ్మ రాజ్యమే మేలని తలంచి ఆశీర్వదించారన్నారు. మీ ఆశలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేయడమే మా ఉద్దేశమని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ ఒక విధంగా రాష్ట్రాన్ని మోసం చేస్తే మోడీ మాత్రం దేశ ప్రజలను మరింత ఘోరంగా మోసం చేశారని అన్నారు. పీఎం ఆవాస్ యోజన కింద ఇళ్లు ఇస్తున్నామని చెప్పిబీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎంత మంది పేదలకు ఇళ్లు ఇచ్చిందో ఖచ్చితంగా లెక్క చెప్పాలని కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్‌లు సమాధానం ఇవ్వాలని అన్నారు. పేదలు, అర్హులైన వారికే తాము ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, కోటీశ్వరులకు ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏ పథకం ప్రారంభించినా దానిని మొత్తం అమలు చేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని, హడావిడిగా ప్రారంభించి అటక మీద పెట్టే ప్రయత్నం చేయమని ఆయన స్పష్టం చేశారు. నాడు ఆకాశమే హద్దుగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓటులను వేయించుకోవచ్చని, పీఎం ఆవాస్‌యోజన ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లో మోడీ ఓట్లు అడగాలని, వారు చెప్పే మాటలకు హద్దు లేదని అన్నారు. మోడీ బట్టలపై ఉన్న శ్రద్ధ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చూపడం లేదని అన్నారు. 2022 వరకు దేశంలోని పేలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నికలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో పెట్టారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఎంత మందికి ఇళ్లు కట్టించారో తేల్చి చెప్పాల్సిందేనని అన్నారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని నరేంద్రమోడీ హామీ ఇచ్చారని, కానీ పెట్టుబడి దక్కక లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కనీస మద్దతు ధర ఇవ్వాలని ఢిల్లీ సరిహద్దుల్లో దీక్షలు చేస్తుంటే మోడీ ప్రభుత్వం వారిపై తూటాలు పేల్చడం దారుణమన్నారు. స్విస్ బ్యాంకుల్లో నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని మోడీ చెప్పారని, రూ.15 లక్షలు కాదు కదా రూ.15 పైసలు కూడా వేయలేదని విమర్శించారు. 2014 ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోడీ చెప్పారని అలా చేసినట్లైతే ఈ పదేళ్లలో తెలంగాణకు కనీసం 60 లక్షల ఉద్యోగాలు వచ్చేవని అన్నారు.

- మాట ఇచ్చినట్లే 92 రోజుల్లోనే...

మా ప్రభుత్వం వచ్చి 92 రోజులు అయిందని, ఈ కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అనర్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటికే సుమారు 24 కోట్ల పైచిలుకు మహిళలు ఆర్టీసీ బసునసల్లో ఉచితంగా ప్రయాణం చేశారని ముఖ్యమంత్రి అన్నారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని అన్నారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం బారిన పడుతున్న మహిళలను రక్షించేందుకు యూపీఏ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని, కానీ మోడీ, కేసీఆర్‌లు కలిసి రూ.1200కు పెంచేశారని అన్నారు. పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర భరించలేక గ్యాస్ పొయ్యి పైన పడేసి మహిళలు కట్టెల పొయ్యి వైపు వెళ్తుంటే అలా వెళ్లవద్దని భావించి రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించామన్నారు. అధికారంలోకి రాగానే రూ.500కు సిలిండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని, తాను భద్రాచలంలో, ఇల్లెందులో పాదయాత్ర చేస్తున్నప్పుడు, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఇతర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వ్యవసాయానికి ఉచిత కరెంట్ ఇస్తున్నామని, భూమి లేని మాకు కూడా ఉచిత కరెంట్ ఇవ్వాలని, కరెంట్ బిల్లులు కట్టలేకపోతున్నామని పేద ప్రజలు విన్నవించారని, అందుకే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పుడు టీవీ పెట్టుకున్నా, ఫ్యాన్ వేసుకున్నా బిల్లు రాదని, ఆడ బిడ్డలు రూపాయి రూపాయలు కూబెడెట్టి కరెంట్ బిల్లులు కట్టనవసరం లేకుండా 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.

- భద్రాచలం రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు, ఆలయ అభివృద్ధికి రూ.180 కోట్లు

కాంగ్రెస్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలమైన అనుబంధం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టులకు ఎంత వైరుధ్యం ఉన్నా ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినరా ఈ రోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యకర్తలు ఎన్ని కేసులైనా తట్టుకున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకొని నిలబడ్డారని అన్నారు. 2014, 2018తో పాటు మొన్నటి శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఒక్కో సీటు చొప్పునే ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మొదటి నుంచి ఖమనమం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదని, కేసీఆర్ మాయమాటలకు లొంగలేదని, అందుకే ఇందిరమ్మ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే మొదలుపెట్టడం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కోరారని, రాములవారి ఆలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగారని ముఖ్యమంత్రి అన్నారు. గోదావరి ఉప్పొంది ఏటా భద్రాచలం ఊళ్లోకి, ఇళ్లలోకి నీరు వస్తుందని, రిటైనింగ్ వాల్ కట్టాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్ణయించి రూ.500 కోట్లు మంజూరు చేశామని అన్నారు. అదేవిధంగా రామాలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నోటి నుంచి వచ్చే తీపి కబురు కోసం ప్రజల కోరికను దృష్టిలో పెట్టుకుని సమావేశం అనంతరం అధికారులతో అత్యున్న తస్థాయి సమావేశం నిర్వహించి తక్షణమే ఆలయం అభివృద్ధి చేయడానికి రూ.180 కోట్ల నిధులను విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరిన్ని నిధులతో భారత దేశంలోనే భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయాన్ని అద్భుతంగా తీఇర్చదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజల కష్టాలు తీర్చాల్సిన బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా పినపాక, అశ్వారా వుపేట, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు అందించారు.

-రాముడిని దర్శించుకున్న సీఎం, డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇతర రాష్ట్ర మంత్రులు తదితరులు సోమవారం దర్శించుకున్నారు. సారపాక ఐటీసీ బీపీఎల్ గ్రౌండ్‌లో హెలికాప్టర్ ద్వారా వచ్చిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు నేరుగా భద్రాద్రి రాముని ఆలయానికి చేరుకున్నారు. ఇక్కడ ఆలయ అర్చకులు సీఎం,డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులకు పరివట్టం కట్టి సాంప్రదాయబద్ధ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీలక్ష్మీతాయారమ్మ అమ్మవారిని, అభయాంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనాన్ని అందజేశారు. భద్రాద్రి రాముని దర్శనం అనంతరం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణానికి చేరుకుని ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే...

-బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11 :

10 యేళ్ల మోడీ ప్రభుత్వంతో విసిగి వేసారిన ప్రజానీకం ఇందిరమ్మ రాజ్యం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో దేశవ్యాప్తంగా అత్యధిక స్థానాలు కాంగ్రెస్‌కు కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించిన ఆయన ప్రభుత్వ ఏర్పాటుకు ముందు ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో భాగంగా 5వ గ్యారంటీగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మణుగూరులో పార్లమెంటు ఎన్నికల తొలి ప్రచార సభను ప్రజాదీవెనతో ప్రారంభించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల కోసం ఏఐసీసీ ఇటీవల దేశవ్యాప్తంగా 39 మంది అభ్యర్థుల పేర్లు ఖరారు చేయగా మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ పేరు ప్రకటించింది. ఈ నేపథ్యంలో మణుగూరు ఐటీఐ కళాశాల ప్రాంగణం వేధికగా నిర్వహించిన ప్రజాదీవెన సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పాల్గొన్న మంత్రులు, కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధినాయత్వం ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. పార్లమెంటు ఎన్నికలకు దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు సిద్ధం అవుతుంటే తెలంగాణ రాష్ట్రంలో 10యేళ్ల పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించడానికి వెనకడుగు వేయడం పిరికతనంగా పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 17 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా 14 సీట్లలో గెలువబోతుందని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిగిలిన స్థానాల్లో కూడా గట్టి పోటీ ఇవ్వబోతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమ వేదికగా ఉన్న ఖమ్మం జిల్లా రుణాన్ని కాంగ్రెస్ అధినాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులను, రాజ్యసభ స్థానం ఇచ్చి రుణం తీర్చుకుందని అదే తరహాలో తెలంగాణ ప్రజానీకం ఖమ్మం జిల్లాలో భాగమైన మహబూబాబాద్ పార్లమెంటు స్థానం కూడా1,50,000 మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు బహుమతిగా అందించాలని పిలుపుఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు బహిరంగ ఒప్పందాలు లేకపోయినప్పటికీ లోపాయికారి ఒప్పందాలతో అభ్యర్థుల ప్రకటనను తాత్సారం చేస్తూ చీకట్లో అలాయిబలాయి చేసుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నిజామాబాద్ నుండి కేసీఆర్ కూతురు ఇప్పటికే ఒకసారి ఎంపీగా చేసినా అనుబవం ఉన్నప్పటికీ ఆ స్థానంలో తన కూతురు పేరుగాని మరే బీఆర్ఎస్ నేత పేరుగాని అభ్యర్థిగా ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సిట్టింగ్ స్థానాల్లోనూ ఓటమి భయంతో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నామా నాగేశ్వరరావు, మాలోత కవితలను పోటీ చేయమనే దమ్ము లేక కేసీఆర్ మౌనం పాటిస్తున్నారని అన్నారు. బీజేపీ తొలి జాబితాలో ప్రకటించిన 9 ఎంపీ స్థానాల్లో కేసీఆర్ ఒక్క అభ్యర్థిని కూడా ఎందుకు ప్రకటించలేకపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినాయకత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరుతో జరిగిన దోపిడిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసమే సుపరిపాలన అందించే దివగా ఇచ్చిన ప్రతి హామీని భేషరతుగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండాసురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌లు ప్రజా దీవెనలో ప్రసంగించారు. పార్లమెంటు ఎన్నికల ప్రచార సన్నాహక సభగా ప్రజాదీవెన సభను అభివర్ణించిన మంత్రులు, ఎమ్మెల్యే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం గట్టి కృషి చేయాలని తెలంగాణ ప్రజానీకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, తెల్లం వెంకట్రావ్, కోరం కనకయ్య, రాందాస్‌నాయక్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, జెడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ డీసీసీబీ ఛైర్మన్ ముప్వా విజయ్ బాబు, తంబూరి దయాకర్‌రెడ్డి, పినపాక నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

పట్టపగలు నిఘాలు - రాత్రి వేళల్లో చొరబాటులు

దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :

మండలంలో అత్యధికంగా వరుస దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఎప్పుడు ,ఎక్కడ ఎలా దొంగలు వచ్చి పడతారో...? లేక ప్రాణాలే పోతాయో...? అనే భయం గుప్పెట్లో ప్రజలు జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికి మండలంలో గత నెల, రెండు నెలల క్రితం నుండి అత్యధికంగా దోపిడీలు, దౌర్జన్యాలు, దొంగతనాలు, దాడులు మితిమీరి పోతున్నాయని సామాన్య ప్రజానీకం గగ్గోలు పెడుతున్నారు. నియంత్రించాల్సిన అధికారులకు పనిభారం పెరగడం తో వరుస దొంగతనాలు జరుగుతున్నాయా..? లేక దొంగలకే నైపుణ్యత పెరిగి నమ్మకమనే ముసుగులో తిరుగుతూ ఎవరూ లేని సమయంలో అధునుమాని దోపిడి చేస్తున్నారా...? అనే ప్రశ్నలు మండల కేంద్రంలో చర్చించుకోవడం విశేషం గా చెప్పవచ్చు. గత నెలలో ముష్టిబండ గ్రామంలో ఓ రైతు ఇంట్లో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు గేట్లు తీసుకొని సరాసరి ఇంట్లోకి చొరబడ్డ ఉదంతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సిసి కెమేరా రికార్డింగ్ లు సోషల్ మీడియాలో చక్కెరలు కొట్టడంతో ఈ విషయం పలువురి దృష్టిలో పడింది. అంతేగాక మండలపల్లి హెచ్‌పి బంక్ సమీపంలో రోడ్డు ప్రక్కనే ఉన్న డాబా

హోటల్ లో గుర్తు తెలియని వ్యక్తులు ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును అపహరించుకుపోయారని వార్తలు గుప్పుమన్నాయి. అడ్డుగా ఉన్న వృద్ధ దంపతులపై దాడి చేసి గాయపరిచి దౌర్జన్యంగా దోపిడి చేసినట్లు సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అయ్యాయి. కుటుంబంలోని భేదాభిప్రాయాలతో గత నెల ఓ వృద్ధురాలి ని బెదిరించి, అడ్డుకోబోయిన తన కోడలిపై కూడా దౌర్జన్యం చేసి ప్రహరీ గోడను కూల్చిన దుండగులపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఆ వృద్ధురాలి ఫిర్యాదులపై కనీసం చర్యలు కూడా లేవని వృద్ధురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దౌర్జన్య కారులు వృద్ధులపై దాడులు చేసి హతమారుస్తున్నట్లు వచ్చే వార్తలు చూస్తుంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రజలు జీవనం సాగిస్తున్నట్లు తెలుస్తుంది. తాజా గా గత రాత్రి ఓ ఇంట్లో దొంగలు చొరబడి బంగారం, కొంత నగదు ను అపహరించినట్లు వార్తలు వస్తున్నాయి. పట్టపగలు కొంతమంది మహిళలు మధ్యాహ్న సమయంలో ఇంట్లో ఎవరూ లేనిది గమనించడానికి చెత్తవేరుకొనే నెపంతో ఇళ్ళలోకి వస్తున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం. ఇంటి యజమానులు గాని, సభ్యులు గానీ, వేసవికాలం కావడంతో దాదాపుగా 2 లేదా 3 గంటల సమయంలో కాస్తంత అలసట తీర్చుకోవడానికి తలుపులు వేసి, గేట్లు మూసి నిద్రించే సమయంలో ఈ తరహా మహిళలు రిక్కీ నిర్వహిస్తున్నట్లు , ఆపై ఆ ఇంటికి సంబందించిన పూర్తి సమాచారాన్ని సంబంధిత దొంగల ముఠాకు చేరవేస్తుండొచ్చుననే అనుమానాలు ప్రజలలో బాగా ఉన్నాయి. చూడటానికి చెత్త, పాత ఇనుము, పాత ప్లాస్టిక్ డబ్బాలు సేకరించే వారే గదా అనుకొనే విధంగా వేషధారణ ఉండటంతో ఎవరికీ అనుమానం తలెత్తే అవకాశం లేకపోవడం వీరికి ప్లస్ పాయింట్ గా చెప్పవచ్చు. అంతకీ ఇంటి యజమాని ఒక వేళ వారిని గమనించి నప్పటికీ ఎక్కడా కూడా తడబాటు లేకుండా కాస్తంత అన్నం ఉంటే పెట్టండయ్యా...! ఆకలిగా ఉందంటూ ప్లేటు ఫిరాయిస్తూ అక్కడి నుండి నెమ్మదిగా ఎవరికీ అనుమానం రాకుండా జరుకుంటారని స్థానికులు కొందరి ద్వారా వస్తున్న సమాచారం. ఏది ఏమైనప్పటికీ ద్విచక్రవాహనాలు, విలువ గల వస్తువలు, ఇంటి బయట ఉండే ఏదేని మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్లు, వంటి వగైరా విలువైన వస్తువులకు ఎవరికి వారే భద్రపరుచుకోపోతే , చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నా ఆశించినంతగా ప్రయోజనం లేక పోవచ్చునేమో.. జర భద్రం ప్రజలారా.....!

యస్‌బిఐటికి ప్రతిష్టాత్మకమైన న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు

జాతీయ స్థాయిలో ప్రమాణాలకు గుర్తింపు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

విద్యావిభాగం, మార్చి11,ప్రభాతవార్త:-

యస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయస్థాయిలో ప్రమాణాలకు గుర్తింపుగా ఇచ్చే నేషనల్ అసిస్టెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ ఎ ప్లస్ శ్రేణి లభించిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలియజేశారు. న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు రావటం పట్ల సోమవారం కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జెసి కృష్ణ మాట్లాడుతూ గతంలో ఉన్న బిప్లస్ కంటే తమ కళాశాల మరిన్ని వసతులు,ప్రమాణాలను పాటించడతో పాటు డిజిటల్ క్లాస్ రూమ్స్, అత్యాధునిక ల్యాబ్స్,లైబ్రరీ ఏర్పాటు చేయడంతో

ప్రతిష్టాత్మకమైన ఏప్లస్ గ్రేడ్‌ను సాధించగలిగాయని వారు తెలిపారు. ఖమ్మం నగరంలో ఏప్లస్ గ్రేడ్ సాధించిన మొట్ట మొదటి ఇంజనీరింగ్ కళాశాల తమ యస్‌బిఐటి అవ్వడం గర్వకారణం అని వారు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.దాత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు అందించాల్సిన ప్రమాణాలలో,అధ్యాపకులు ఎంపికలో ఇతర సాంకేతిక విషయాలలో ఎక్కడా రాజీపడలేదని,తమ కృషికి తగినట్లుగా తమ కళాశాలకు న్యాక్ ఏప్లస్ గుర్తింపును ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్,వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్‌బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు,డా.ఎ.వి.వి శివప్రసాద్,జి.ప్రవీణ్‌కుమార్,డా.జె.రవీంద్రబాబు ,డా.యన్.శ్రీనివాసరావు,హెచ్ఒడిలు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో

రాష్ట్రస్థాయి 3వర్యాంకు సాధించిన హార్వెస్ట్

విద్యావిభాగం, మార్చి11, ప్రభాతవార్త:-

డా.ఏ.ఎస్.రావు ఆవార్డ్ కౌన్సిల్ హైదరాబాద్ వారు రెండు స్థాయిల్లో నిర్వహించిన పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థినీ, ఉత్తమ కనబరచి రాష్ట్రస్థాయి 3వ ర్యాంకుతో పాటు, రాష్ట్ర స్థాయి 10లోపల 6 ర్యాంకులు సాధించారని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.గణితం,బయాలజీ,సైన్ ్సకు సంబంధించి 9,10వ తరగతుల విద్యార్థినీ,విద్యార్థులలో విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు ప్రముఖ డా.ఏ.ఎస్.రావు ఆవార్డ్ కౌన్సిల్ వారు ప్రతియేట రెండుస్థాయిల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. ఈ విద్యా సంవత్సరానికి గాను జనవరిలో నిర్వహించిన పరీక్ష ఫలితాలు ఇటీవల విడుదల చేయగా తమ విద్యా సంస్థకు చెందిన 10వతరగతి విద్యార్థినీ, విద్యార్థులు ధాత్రిజ రాష్ట్ర స్థాయి 3వ ర్యాంకు సాధించి ప్రశంసాపత్రంతో పాటు,నగదు బహుమతిని అందుకోవడం జరిగిందని టి.రేవంత్‌కుమార్ రాష్ట్ర స్థాయి 4వ ర్యాంకు కె.హర్షిత్,సి.హెచ్.కృష్ణ మాధుర్ రాష్ట్ర స్థాయి 6వ ర్యాంకు, పి.అన్వితారెడ్డి, ఎం.శరత్‌చంద్ర రాష్ట్ర స్థాయి 10వ ర్యాంకులు సాధించారని,9వ తరగతి నుండి వరుణ్ శ్రీ చైతన్య 16వ ర్యాంకు,షాజియా ఇరమ్ 20వ ర్యాంకులు సాధించారని వారు తెలిపారు.మార్చి10వ

తారీఖున హైద్రాబాద్‌లో డా.ఏ.ఎస్.రావునగర్‌లో డా.హోమీబాబా సెంట్రల్ హాల్ నందు జరిగిన ఆవార్డు ఫంక్షన్ నందు తమ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు నగదు బహుమతులను అందుకోవడం జరిగిందని వారు వివరించారు.సోమవారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి,విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో ఐఐటి బ్రాంచ్ ఇంచార్జ్ జి.ఉమా మహేశ్వరరావు,కె.నాగరాజు పాల్గొన్నారు.

నేరాలు-ఘోరాలు

రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

మధిరరూరల్, మార్చి 11, ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తూ గుర్తుతెలియని రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని తొండగలగోపారం రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. ఇతని వయస్సు 35సంవత్సరాలు ఉంటాయని రైల్వే పోలీసులు తెలిపారు. అతని వద్ద ఎలాంటి గుర్తింపుకార్డులు, ఆధారాలు లభించలేదు. ఈ వ్యక్తి శవాన్ని గుర్తించటం కోసం ఖమ్మం అన్నపొండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు సహాయంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రి నందు భద్రపరిచామని తెలిపారు. ఈమేరకు ఖమ్మం జీఆర్పీ ఎస్ఐ భాస్కర్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సై రామారావు చొరవతో ఆదివాసిగూడెంలో బోరు మరమ్మత్తు

కారేపల్లి,మార్చి 11, ప్రభాతవార్త :

కారేపల్లి మండలం ఎర్రబోడు సమీపంలోని ఊటవాగు అరివాసీగూడెంలో త్రాగునీటి బోరు చేడి పోయి అక్కడి గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. 20 ఏండ్ల క్రితం వలస ఆదివాసీ గిరిజనుల కోసం ఐటీడీఏ హ్యాండ్ బోరును నిర్మించింది. ఈ బోరు చెడిపోయి నీటి కోసం అడవి లోని వాగుకు కిలోమీటరు దూరం వెళ్ళి చెలిమలలోని నీటిని తెచ్చుకోవల్సి వస్తుంది తమ ఇబ్బందులను ఆదివాసీల ఆత్మబంధువు అయినా గత కారేపల్లి ఎస్సై ప్రస్తుతం ఖమ్మం రూరల్‌లో ఎస్సైగా పనిచేస్తున్న పుష్పాల రామారావు ధృష్టికి అదివాసీ యువకులు తీసుకవేళ్లారు వెంటనే స్పందించిన ఎస్సై పుష్పాల రామారావు అదివాసీగూడెంకు బోరు మెకానిక్‌ను పంపి బోరుకు అవసరమైన మెటిరియల్‌ను రూ. 15 వేలను సొంత ఖర్చుతో తెప్పించి బోరు మరమ్మత్తులను చేయించారు. దీంతో అదివాసీల నీటి ఇబ్బందులు తోలగిపోయాయి, తమ నీటి బాధను తప్పించిన ఎస్సై పుష్పాల రామారావుకు ఆదివాసి గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి పోలీస్ కమీషనర్‌ను కలిసిన కొరిపల్లి శ్రీనివాస్

క్రైమ్ ఖమ్మం,మార్చి11, ప్రభాతవార్త:-

దండోరా ఉద్యమంలో 30సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసిన మాదిగ ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కమీషనరేట్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న మాదిగ, జిల్లా అధికారి ప్రతినిధి సక్కుర్తి కోటేశ్వరరావు,మాదిగ ప్రచార కార్యదర్శి కనకపూడి వీరస్వామి మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి దుప్పటి ప్రకాష్‌బాబు మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల నరేష్ మాదిగ, మాదిగ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ అధ్యక్షులు చెరుకుపల్లిచిన్న భద్రయ్య మాదిగ పాల్గొన్నారు.

దేవాలయ కమిటి ప్రమాణస్వీకారం

నాగారం, మార్చి 11, ప్రభాతవార్త:-

ఫణిగిరి గ్రామంలో శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవానికి శాసనసభ్యులు సామెల్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అంధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, వైస్ చైర్మన్ కల్లట్లపల్లి సోమయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని

భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీత ధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేసిన పోలీసులు

-మూడు బైక్‌లు స్వాధీనం

-సిఐ రాజువర్మ

చర్ల ప్రభాతవార్త:

తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాలలో తిరుగుతూ ద్విచక్ర వాహనాల దొంగతానానికి పాల్పడే వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ రాజు వర్మ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేఖర్ల సమావేశం వివరాలు వెల్లడించారు. దుమ్ముగూడెం మండలం పైడిగూడెం గ్రామానికి చెందిన కనితి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసి వాటిని ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తూ విలాసవంతమైన జీవితానికి అలవాటు పడినట్లు విచారణలో తేలిందని తెలిపారు. అతన్ని అదుపులోకి తీసుకొని విచారణ జరిపి ఇతని వద్ద నుండి మొత్తం మూడు బైకులను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. జిల్లాలో కూడా పలు పోలీస్ స్టేషన్‌ల్లో ఇతనిపై దాదాపుగా 20 కేసులు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఇతనిపై గతంలో పీడి యాక్ట్ నమోదు చేయడమే కాకుండా కొన్ని కేసులలో కూడా జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. ఇతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై సర్వే : డాక్టర్ శ్రీధర్

చర్ల ప్రభాతవార్త:

కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఇంటింటి సర్వే సోమవారం ప్రారంభించినట్లు కొయ్యూరు వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ తెలిపారు. (ఎల్‌సీ డీసీ) కార్యక్రమంలో భాగంగా సోమవారం ఈనెల 24వ తారీకు వరకు జరిగే సర్వేలో ఎవరికైనట శరీరం పైన స్పర్శ లేనటువంటి మొద్దు బారిని రాగి వర్ణపు మచ్చలు ఉన్నట్లయితే వారిని గుర్తించి ఆ మచ్చలు కుష్టు అయినట్లయితే వారికి వైద్యం అందిస్తామని అన్నారు. వ్యాధిగ్రస్తులను ఏలా గుర్తించాలి అన్నదానిపై ఇప్పటికే సర్వే సిబ్బందికి అవగాహన కల్పించచుఆమని అన్నారు. సోమవారం జరిగిన సర్వేలో డాక్టర్ శ్రీధర్, చింత సత్యనారాయణ, డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వేణుగోపాలకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ జోగమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- కమీషనర్ ఆదర్శసురభి

కార్పొరేషన్, మార్చి11, ప్రభాతవార్త:-

కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్ ఆదర్శసురభి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 35ఫిర్యాదులు రాగా ఆ ఫిర్యాదులన్నింటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఇంతకు ముందు ప్రజావాణిలో వచ్చిన అన్ని ఫిర్యాదులు పరిష్కారం అయ్యాయా లేదా అనేది అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఏమైనా ఫిర్యాదులు పరిష్కారం కానివి ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ఆనందానికి అవధులు లేవు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సభలో ఇందిరమ్మ ఇంటి మంజూరు పథకం పేద నిరుపేద కుటుంబం అందుకుంది. ఆ నిరుపేద కుటుంబంలో ఆనందానికి అవధులు లేకుండా ఎంతో సంతోషంగా సోమవారం గడిపారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యాటనలో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలం సురావరం గ్రామానికి చెందిన వాగేబోయిన సుగుణకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాన్ని అభయాహస్తం పథకం ద్వారా అందుకున్నారు. భర్త రామారావు దివ్యాంగుడు అవడంచే నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబం అనేక ఇబ్బందులు పడుతూ తాటాకు గుడిసెలోనే జీవనం సాగిస్తుంది. ఎన్నో పర్యాయాలు ప్రభుత్వం ద్వారా ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తులు చేసుకున్న ఫలితం లేకపోయింది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టడంతో దుమ్ముగూడెం అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఆ కుటుంబాన్ని ఎంపిక చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలం పర్యాటనలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆ కుటుంబానికి గృహ మంజూరు ఉత్తర్వులను అందించారు. ఆదివాసీ కుటుంబానికి చెందిన వాగేబోయిన సుగుణకు ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం రూ.6లక్షల నిధులు మంజూరు అవ్వనున్నాయి. నియామక పత్రం అందుకున్న తరువాత ఆ కుటుంబం సంతోషంలో మునిగి తెలింది. ఆ కుటుంబం యొక్క చిరకల స్వప్నం నెరవేరడంతో వారి ఆనందానికి అవాదులు లేకుండా పోయాయి. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కోసం సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కరించాలని సీఎంకు సీపీయం వినతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కరించాలని భద్రాలచం పట్టణాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ సీపీయం, సీపీఐ, బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పథకం ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాసరావు, సీపీఐ డివిజన్ కార్యదర్శి రావులపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బలుసు సతీష్‌కుమార్, ఆదివాసీ గిరిజన సంఘ నాయకుడు వీరభద్రం, తదితరులు ఉన్నారు.

పరుశురాం పరివార్‌లో చేరికలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం సారపాక తాళ్ళగొమ్ముూరు సత్యనారాయణ స్వామివారి ఆలయంలో పరశురాం పరివార్ హిందూ సంస్థ వారి ఆధ్వర్యంలో సంస్థ కార్యక్రమాలకు ఆకర్షితులై 25 మందికిపైగా మహిళలు చేరారు. ఆలయ కేంద్రంగా జరిగినటువంటి కార్యక్రమంలో పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ.. మీ అందరికీ సంస్థ ఎప్పుడూ అండగా ఉంటుందని, మనుముందు మంచి హిందూ కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, సారపాక పట్టణ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, గోవర్ధన, శివ, ఆప్పారావు, మహిళా సభ్యులు ప్రమీల, భవానీ, ఇందు ప్రియ, లక్ష్మీ, రాజేశ్వరి, రాజ్యం, శాంతి సుధ పాల్గొన్నారు.

ప్రజా దీవెన సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మణుగూరులో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా దీవెన మహాసభకు బూర్గంపహాడ్ మండలం నుండి సోమవారం కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు బస్సులను ఏర్పాటు చేశారు. మండల కేంద్రం నుండి నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వరనంయలో జరిగే సభకు యువజన కాంగ్రెస్ నేతృత్వంలో సుమారు 150 మోటార్ సైకిల్‌లపై మణుగూరు బయలుదేరారు. యువజన కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్ నాయకత్వంలో యువకులు, కాంగ్రెస్ అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యూత్ నాయకులు గుండె వెంకన్న, శనగ కిషోర్, సిర్రా నాని యాదవ్, బాలకృష్ణ, దుద్దుకూరి రమేష్, కన్నెబోయిన సారధి, సందీప్, నిమ్మల హరీష్, సంతోష్, కుమార్, సాయి, వంశి, ముఖేష్, చందు, సతీష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఈ ప్రజా దీవెన సభకు లక్ష్మీపురం గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం రమేషన రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ ప్రజా దీవెన సభకు భారీగా హాజరయ్యారు. వారితోపాటు మాజీ పిఎసిఎస్ చైర్మణ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఇంగువ రమేష్, చక్రవర్తి, ఆవుల నాగిరెడ్డి, ఎడంకంటి పెద్ద రోషిరెడ్డి, ఎడమకంటి పిచ్చిరెడ్డి, చంచలపు శ్రీనివాస రావు, సర్వేశ్వరరావు, రమేష్, మంద నాగరాజు, కైపు శ్రీనివాసరెడ్డి, దేగల ధర్మయ్య, క్రాంతి రెడ్డి, సిర్ర ప్రభాకర్, వీరభద్రా చారి, పుట్టి తిరుపతయ్య, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు తరలివెళ్లారు.

ఆటల పోటీల్లో గెలుపోటములు సహజం
కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

చింతకాని, మార్చి 11, ప్రభాతవార్త

ఆటల పోటీల్లో గెలుపోటములు సహజమేని ఓడిపోయినా, గెలిచినా సమాన భావంతో అంగీకరించాలని సిపిఐ శాసన సభ పక్షనేత, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని నేరెడ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో

నిర్వహించిన రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెండు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం హర్షించదగిన విషయమన్నారు. అనంతరం ఈ పోటీల విజేతలకు మొదటి బహుమతి ఖమ్మం అకాడమీ జట్టుకు 45000, రెండో బహుమతి గుంటూరు జిల్లా సత్తెనపల్లి జట్టుకు 35000, మూడో బహుమతి కృష్ణ టీంకు 25000, నాలుగో బహుమతి కొత్తగూడెం జట్టుకు 20000, ఐదో బహుమతి గంగుల నాచారం 15000, ఆరో బహుమతి కొత్తగూడెం బి జట్టుకు 10000, ఏడో బహుమతి ఖమ్మం బి జట్టు 8000, 8వ బహుమతి కల్లూరు జట్టు 6000, 9వ బహుమతి కోమట్లగూడెం జట్టు 5000 రూపాయలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, రవీంద్రబాబు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దూసర నేతాజీ ఏసు, ప్రభాకర్, బాబి, గోగుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనంతారంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

కొణిజర్ల,మార్చి11,ప్రభాతవార్త:

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవ క్యాక్రమాన్ని దుంపల ప్రకాశం అధ్యక్షతన సోమవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా స్థానిక గ్రామానికి చెందిన ప్రొఫెసర్ వినుకొండ తిరుమల్ రిబ్బనన కట్ చేయగా, మాల మహానాడు నాయకుడు గుద్దేటి వీరభద్రం, హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం నాయకులు లింగాల రవికుమార్, నెల్లూరు కోటేశ్వరరావుల చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ తిరుమల్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సామాన్య పేద కుటుంబంలో పుట్టి అత్యున్నత చదువులు చదివి భారతదేశానికి ఒక ప్రత్యేకమైన రాజ్యాంగాన్ని అందించడంలో ప్రముఖ పాత్ర పోషించి రాజ్యాంగాన్ని రూపుదిద్ది దేశ ప్రజల చేతులకి ఇచ్చి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది ప్రపంచ దేశాలతో పాటు మనదేశంలో కూడా అత్యధికంగా వివక్షతకు గురవుతుననన సామాన్య పేద ప్రజలను బానిస సంకెళ్ళ నుండి విముక్తి చేయుటకు వారి జీవితాల్లో వెలుగులు నింపుట కొరకు వెలకట్టలేనిదని, అనగారిన వర్గాల కోసం ప్రత్యేక చట్టాలను రూపుదిద్ది, దేశ ప్రజల్లో సమానవత్వాన్ని సాధించుటలో అలుపెరగని కృషి చేసి చివరికి తన కుటుంబాన్ని కూడా త్యజించుకొని మనందరి జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మహనీయుడైన మనందరి భావితరాల దిక్సూచి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు మనం అందరం కృషి చేయాలని కోరి అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెట్టు వెంకటేశ్వర్లు, జమ్మి జైపాల్, దాసరి శ్రీను, కరాటే వేణు, దుంపల కిషోర్, తప్పేటి భాస్కర్, గ్రామస్థులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు జడ్పీచైర్మన్ కమల్‌రాజ్ శంకుస్థాపన

మధిరరూరల్, మార్చి 11, ప్రభాతవార్త:

మధిర మండలంలోని ఆత్కూరు, కృష్ణాపురం, నిధానపురం గ్రామాల్లో ఎంపీ నామ నాగేశ్వరరావు నిధులు రూ.27లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి సోమవారం జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కమల్‌రాజ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఎంపీ నామా నాగేశ్వరరావు అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసిన ఎంపీ నామా నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, వైస్‌చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మాజీ రైతుబంధు కన్వీనర్ చావా వేణు, మాజీ సర్పంచ్‌లు బుర్రి సునీత, అబ్బూరి సంధ్యారాణి, మారంపూడి నాగమణి, మాజీ ఎంపీటీసీ వేంపాటి మరియమ్మ, కర్నాటి శ్రీను, కూనా నరేందర్‌రెడ్డి, మారంపూడి ప్రసాద్, అబ్బూరి రామన్, బుర్రి బాబు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కోటేశ్వర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్ల రద్దుకు బిజెపి కొత్త నాటకం : సిపిఎం

బోనకల్, మార్చి 11, ప్రభాతవార్త

ఎన్నికల బాండ్ల రద్దు ప్రక్రియకు విఘాతం కలిగించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ద్వారా బిజెపి ప్రభుత్వం కొత్త నాటకాలు ఆడుతోందని, సిపిఎం మండల కార్యదర్శి దొండపాడు నాగేశ్వరరావు విమర్శించారు. ఎన్నికల బాండ్లపై బిజెపి, ఎస్‌బిఐ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సిసిఎం ఎస్‌బిఐ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ తాజాగా సోమవారం సుప్రీం కోర్టు తీర్పు బిజెపికి, ఎస్‌ఐబికి చెంప చెల్లుమనిపించేలా ఉందన్నారు. ఈనెల 12 కల్లా వివరాలు వెల్లడించాలని ఆదేశించిందన్నారు. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ఆ బాండ్లు ఎవరెవరు కొన్నారు ఎవరికి ఇచ్చారు. అనే అంశాలతో పూర్తి వివరాలను మార్చి 6లోగా ఎన్నికల సంఘానికి నివేదించాలని, ఎన్నికల సంఘం ఆ వివరాలు మార్చి 13 కల్లా ప్రచురించాలని, ఫిబ్రవరి 14న ఆదేశించిందన్నారు. గత సోమవారం మరింత గడువు కావాలంటూ ఎస్‌బిఐ సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. డేటా డికోడింగ్, దాతలు, వివరాళాలను సరి

చూడడమనేది సంక్లిష్టమైన ప్రక్రియ అని, వచ్చే జూన్ 30 వంకు గడువు కావాలని కోర్టును కోరిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ గొప్పగా చెప్పుకుంటున్న డిజిటల్ ఇండియా కాలంలో అత్యాధునిక బ్యాంకింగ్ ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో సుప్రీం కోర్టు ఇచ్చిన గడువే చాలా ఎక్కువని, ఇపుడు ఇది కూడా చాలదంటూ ఎన్నికల తర్వాత చూస్తామంటూ ఎస్‌బిఐ కోరడం పట్ల సర్వత్రా విస్మయం వ్యక్తం అవుతోంది. ఎన్నికల బాండ్లను చట్టబద్ధమైన రాజకీయ అవినీతిగా మార్చేసుకుని బిజెపి కోట్లకు పడగలెత్తిందన్నారు. ఎస్‌బిఐ ద్వారా బిజెపి ఈ దొడ్డిదారి వ్యూహాలు పన్నుతోందన్నారు. ఈ మొత్తం ఎన్నికల బాండ్ల వ్యవహారంలో అతిపెద్ద లబ్ధిదారు బిజెపినే అన్నది కాదనేని సత్యమన్నారు. 2022-23 చివరి నాటికి మొత్తంగా ఈ పథకం ద్వారా రూ.12వేల కోట్లు రాగా 6500 కోట్లు బిజెపికి వెళ్లాయన్నారు. ఇటువంటి కీలకమైన విషయంలో వివరాల అందజేతకు నాలుగు మాసాల సమయం కావాలని ఎస్‌బిఐ కోరడాన్ని ప్రతిపక్ష నేతలు, ప్రముఖులు పలువురు ప్రశ్నిస్తున్నారన్నారు. ఎస్‌బిఐ అడిగిన జూన్ 30 కల్లా లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ కూడా ముగిసిపోతుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోయినపల్లి వీరబాబు, కిలారి సురేష్, నిమ్మతోట ఖాన, బిల్లా విశ్వనాధం, ఆదినేను మల్లిఖార్జునరావు, ఏసుపోగుబాబు, మాదినేని నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

పాటేళ్ల పందాలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

మధిరరూరల్, మార్చి 11, ప్రభాతవార్త:

మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని మధిరలోని శ్రీమృత్యుంజయస్వామి దేవాలయం సమీపంలో ఏర్పాటుచేసిన గొర్రెపొటేళ్ల పందాలను సోమవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించటం అభినందనీయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ అధ్యక్షుడు చావా వేణు, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, అద్దంకి రవికుమార్, సత్యనారాయణరెడ్డి, అల్లాడి గోపాలరావు, నన్నబోయిన గంగరాజు, వంకాయలపాటి నాగేశ్వరరావు, మాగం ప్రసాద్, కోట దేవిడ్, ఆదిమూలం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

మధిరరూరల్, మార్చి 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగవరప్పాడు గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీకి ఏడు కుటుంబాల వారు సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో పార్టీలో చేరిన వారందరికి నందిని కాంగ్రెస్ కండువాలు వేసి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రంగా హన్మంతరావు, దారా బాలరాజు, పారుపల్లి విజయ్, రంగా శ్రీను, మునుగోటి వెంకటేశ్వరరావు, కోరంపల్లి చంటి, కర్లపూడి వాసు, మోరబోయిన కృష్ణ, కోట అచ్చయ్య, మాజీ సర్పంచ్ చావలి రామరాజు, పినెననబోయిన కృష్ణమూర్తి, దోమందుల గోపి, దోమందుల కోటేశ్వరరావు, శ్రీను, చిన్న శ్రీను పాల్గొన్నారు.

వెలనాటి వెంకటప్పయ్య సేవలు చిరస్మరణీయం

కొణిజర్ల,మార్చి11,ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెలనాటి వెంకటప్పయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశదిన కర్మ కార్యక్రమం సోమవారం వెంకటప్పయ్య స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. పలువురు టిడిపి నాయక శ్రేణులతో వివిధ పార్టీల నాయకులు వెంకటప్పయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ రామనాధం, కూరపాటి వెంకటేశ్వరరావు హాజరై వెంకటప్పయ్య మాట్లాడుతూ వెలనాటి వెంకటప్పయ్య తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తన తుదిశ్వాస విడిచే వరకు పార్టీ బలోపేతం కోసం చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాతా సుధాకర్‌రావు, చిట్టిబాబు, బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, బొంతు రాంబాబు, తాళ్ళపల్లి కృష్ణ, చెరుకుమల్లి కుటుంబరావు, కృష్ణ, వడ్డే నారాయణరావు, కోసూరు శ్రీనివాసరావు, గుమ్మా రోశయ్య, మదన్‌లాల్, కొండబాల కోటేశ్వరరావు, కామినేని నరసయ్య, చిన్న పుల్లయ్య, నల్లమల వెంకటేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అభ్యుదయ న్యాయవాది బొల్లేపల్లి లక్ష్మీనారాయణ

కొత్తగూడెం లీగల్, మార్చి 11 - ప్రభాతవార్త:

ఈ నెల 7వ తేదీన మృతి చెందిన సీనియర్ న్యాయవాది బొల్లేపల్లి లక్ష్మీనారాయణ అభ్యుదయ, వామపక్ష అభిమాని, గొప్ప న్యాయవాది అని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మ క్కడ్ అన్నారు. సోమవారం నాడు కొత్తగూడెం జిల్లా కోర్టులో జరిగిన ఫుల్ కోర్టు రెఫరెన్స్‌లో ఆయన బొల్లేపల్లి జీవిత విశేషాలను కీర్తు ముందు ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతు కుటుంబంలో జన్మించిన బొల్లేపల్లి 92వ ఏటా మరణించారని, 1956 నుంచి న్యాయవాద వృత్తిలో ఉన్నాడని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, నవభారత్ ఫెర్రో అల్లెయ్స్ ప్రైవేట్ కంపెనీకి కొంత కాలం స్టాండింగ్ కౌన్సిల్ గా ఉన్నారన్నారు. క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలు నిర్దోషులుగా బయట పడినప్పటికీ వారిని మళ్లీ నేరాలు చేయవద్దని మందలించారని, ఆయన ఒక సామాజిక అకుంటిత నిపుణుడు అని కొనియాడారు. యువ న్యాయవాదులకు ఆయన మార్గదర్శి అని, ఆయన జీవితం యువ నాయకులకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ సంతాపసభలో జిల్లా జడ్జి పాటిల్ వసంత్, మొదటి అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎం.శ్యామ్‌శ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సాయిశ్రీ, మూడవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్, ఏజీపీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు పాల్గొన్నారు.

బార్ అసోసియేసన్ ఆధ్వర్యంలో సంతాపం

కొత్తగూడెం లీగల్, మార్చి 11 - ప్రభాతవార్త:

ఫుల్‌కోర్టు రిఫరెన్స్ అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేసన్ ఆధ్వర్యంలో సంతాపసభ జరిగింది. పలువురు న్యాయవాదులు సంతాపం తెలియజేస్తూ న్యాయవాది వృత్తికి వన్నె తెచ్చారని కొనియాడారు. వారి నిబద్ధతతకు వ్యక్తిత్వానికి నీతి నిజాయితీలకు మొక్కవోని ధైర్య సాహసాలకు నిలువెత్తు రూపమని గొప్ప మానవతావాది అభ్యుదయ వాది అని అన్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తిని కోల్పోవడం కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులకు తీరనిలోటు అని , వారు చూసిన దారిలో జూనియర్ న్యాయవాదులు నడుచుకోవాలని, నిజమైన నివాళి అని అటువంటి మహనీయుడు న్యాయవాద వృత్తికి గర్వకారణమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సంతాపసభలో న్యాయవాదులు రామచంద్రయ్య, ఆర్. వెంకటరత్నం, సాంబశివరావు, ఉదయభాస్కర్, ఎంఏ రజాక్, గణేష్‌బాబు, శివరాం, ప్రసాద్, జీవీకే మనోహర్, కోటం రాజు, నిరంజన్‌రావు, విజయ్‌కుమార్, బాబురావు, నాగిరెడ్డి, సత్యనారాయణ, కాంతయ్య, అన్నపూర్ణ, మహాలక్ష్మి, పార్వతిలు పాల్గొన్నారు.

ప్రజాదీవెన సభకు తరలిన నాయకులు

కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా పినపాక నియోజకవర్గం మణుగూరులో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ప్రజాదీవెన బహిరంగ సభకు రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వెంకట్‌రెడినడ, ఉత్తమ్ కుమార్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ మీటింగ్‌లో వక్తలు లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ బహిరంగ సభకు ఐఎన్‌టీయూసీ నాయకులు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, యూనియన్ సెంట్రల్ కమిటీ మెంబర్లు నర్సింహారెడ్డి, థర్మపురి, త్యాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, వికాస్ యాదవ్, మహబూబ్, ఆల్బర్ట్, ఏరియా వైస్ ప్రెసిడెంట్‌లు ఎండీ రజాక్, పీతాంబరం, కృష్ణంరాజు, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్, ఐఎన్టఈయూసీ నాయకులు పాల్గొన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలపై సీఎంకు వినతి పత్రం ఇచ్చారు.

మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రమేష్ ముదిరాజ్, శ్రీనివాస్‌ల నియామకం

కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన మెపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జిల్లా నుంచి చుంచుపల్లి మండలం 4 ఇంక్లైన్ గ్రామానికి చెందిన సొప్పరి రమేష్ ముదిరాజ్, కాసబోయిన శ్రీనివాస్ ముదిరాజ్‌లను నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నియమించారు. ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ మ ఉదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్‌లు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు.

ఎలక్ట్రోరల్ బాండ్లను బహిర్గతం చేయాలి

చండ్రుగొండ, మార్చి 11 - ప్రభాతవార్త:

ఎలక్ట్రోరల్ బాండ్లను బహిర్గతం చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీఐ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ... సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీఐ ఎదుట ధర్నా చేశామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని, ఎస్‌బీఐ వివరాలు బయట పెట్టాలని చెప్పారు. మండల కమిటీ సభ్యులు పెద్దిన్ని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా, రామడుగు వెంకటాచారీ, చల్లపల్లి రాజా, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

బాండ్ల వివరాలు వెల్లడించాలి

జూలూరుపాడు, మార్చి 11 - ప్రభాతవార్త:

ధర్మాసనం యొక్క తీర్పును గౌరవిస్తూ ఎస్‌బీఐ ఎలక్ట్రోరల్ బాండ్లు వివరాలు వెల్లడించాలని సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా జూలూరుపాడు మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడతూ... కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కారోనపరేట్లు పార్టీలకు ఇచ్చే ఫండింగ్ వ్యవహారాల్లో ఎలక్ట్రికల్ బాండ్లు విధానాన్ని తీసుకొచ్చి యధేచ్ఛగా కార్పోరేటర్లకు రెడ్ కార్పెట్‌లు పరుస్తూ

ఇవాళ్ల దేశంలో అధికారంలోకి ఉన్న పార్టీ వేల కోట్ల రూపాయలు ఫండింగ్ తీసుకుంటూ దేశ సంపదను మొత్తాన్ని బీజేపీ ప్రభుత్వం నరేంద్రమోడీ కార్పోరేటర్లకు దోచిపెట్టారన్నారు. ఇవాళ భారతదేశంలో ఒక పక్క వృద్ధిసాధిస్తూ ఉన్నామని చెప్తూనే 80 కోట్ల మంది భారతీయులను ఉచిత బియ్యం పంపిణీ చేస్తా ఉన్నాం అని చెప్తున్నారని, అంటే బీజేపీ అధికారంలోకి రావడానికి అంటే ముందు సంపన్నులుగా ఉన్నటువంటి కార్పోరేటర్లను ఇవాలా ఆనాడు ఉన్న ఆస్తి కంటే నాలుగురెట్లు పెంపుదల అయ్యే విధంగా మోడీ చేశారని అన్నారు. వెంటనే ఎస్‌బీఐ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ ఈశ్వర్, లకావత్ శ్రీను, గార్లపాటి వెంకటి, గోడ అభిమిత్ర పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. సోమవారం ఏరియా జీఎం శాలెంరాజును కలిసి విన్నవించారు. గౌతంపూర్‌లోని కమ్యూనిటీ హాల్‌ను గత ఆరు నెలల క్రితం రెన్యువేషన్ పనులు పూర్తి చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ఫాల్ సీలింగ్, ట్రైల్స్, ఫ్లోర్, ఏసీకి సంబంధించిన వైరింగ్ పనులన్నీ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. వెంటనే వాటిని ఏర్పాటు చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. వెంటనే స్పందించిన జీఎం త్వరలోనే ఏసీలు ఏర్పాటు చేయాలని ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డిని ఆదేశించారు.

ఎస్‌బీఐ, మోడీ బాగోతాలు బయటపెట్టాలి

- సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్‌బీఐ చైర్మన్‌ను అరెస్టు చేయాలి

కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:

సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ... మోడీ గుట్టు విప్పి, ఎస్‌బీఐ చేస్తున్న న్యాయధిక్కరణ వాదాన్ని తిప్పికొట్టాలని, మోడీకి అనుకూలంగా వివరిస్తున్న ఎస్‌బీఐ చైర్మన్‌ను అరెస్టు చేయాలని అన్నారు. ఎనిననకల బాండ్లు దాని వివరాలు గోప్యత విషయంలో సుప్రీంకోర్టు ఇప్పిటికే ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలు నిర్లక్ష్యాన్ని చేస్తూ ఎస్‌బీఐ తన తప్పులను కప్పి పుచ్చుకొని ప్రజలను మోసం చేసే పద్ధతిలో మోడీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు. సుప్రీంకోర్టు ప్రజాస్వామ్య బద్ధంగా బ్యాంకులు తమ వద్ద ఉన్న ఎన్నికల బాండ్లు బహిరంగపర్చాలని, బాండ్లు ఎవరెవరికి చెందాయో, ఎక్కడి నుంచి వచ్చాయో, ఏయే పార్టీలకు ఇచ్చారో వ్యక్తుల వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టాలని ఆదేశాలు జారీ చేసినా కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ మళ్లీ వాయిదా తీర్మానాలు కోరడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి శ్రీధర్, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, ఉప్పరపల్లి నాగేశ్వరరావు, వీరన్న, లక్ష్మీ, దారావత్ వెంకన్న, నందిపాటి రమేష్, రాజు, రాజారావు, కొత్తపల్లి రమేష్, బాబు, వై.వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, రాములు, రఘు, రమ, సంధ్య నాగమణి పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని మార్చడం ఎవరితరం కాదు

కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:

భారత రాజ్యాంగం మారనచడం ఎవరితరం కాదని, ఓట్ల కోసం వచ్చే బీజేపీ నాయకులను తరిమికొట్టాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు అన్నారు. బీజేపీ ఓటమే లక్ష్యంగా మాదిగలు పనిచేయాలని, కర్ణాటక బీజేపీ ఎంపీ సంపత్‌కుమార్ వాగ్దే వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. ఇలా గర్వంగా మాట్లాడిన చాలా మంది కాలగర్భంలో కలిసిన చరిత్ర మరువకూడదని, బీజేపీ పార్టీని హెచ్చరించారు. బీజేపీ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వాగ్దేని పార్టీ నుంచి బహిష్కరణ చేయాలని, ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులను కోరారు.

సృజనాత్మకు అర్ధంపట్టిన ఎన్జీసి ఎగ్జిబిషన్

విద్యార్థుల ప్రతిభ అమోఘం

డిఈఓ సోమశేఖర్ శర్మ

విద్యావిభాగం,మార్చి11, ప్రభాతవార్త:-

తెలంగాణ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో సైన్స్ మ్యూజియంలో సోమవారం నిర్వహించిన బెస్ట్అవుట్ఆఫ్ వేస్ట్ ఎగ్జిబిషన్ పోటీలు ఆకట్టుకున్నాయి.వేస్ట్ పేపర్లు పడేసే ప్లాస్టిక్ బాటిల్స్ పేపర్ గుజ్జులు గానుగ కాయలు పల్లి కాయలతో ఆలంకరణ వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సోమశేఖర శర్మ ఎగ్జిబిషన్ సందర్శించి విద్యార్థులచే అద్భుతంగా ప్రదర్శించారని తెలిపారు.ఇక్కడ ప్రదర్శించిన ప్రతి వస్తువు ఆకర్షణీయంగా సృజనాత్మకతను కలిగి

ఉన్నాయని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి మరిన్ని అలంకరణ వస్తువులను తయారు చేయించాలని సూచించారు.వేస్ట్ నుండి బెస్ట్ తీసుకురావాలని వారు అన్నారు.సృజనాత్మకతకు అద్ధం పట్టే విధంగా ప్రదర్శన నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఐబి కార్యదర్శి నారాయణరావు,డిఎస్ఓ దుస్సా జగదీశ్వర్, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త ఇనుముల వెంకటేశ్వర్లు, ఎన్జీసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.రాజశేఖర్,టిబిఎస్ ప్రధాన కార్యదర్శి పంజాల ఐలయ్య,దూరిమెంబర్స్ ఊటుకూరి శ్రీనివాస్,యాకుబ్, రంజిత్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

పాల్వంచ, మార్చి 11 - ప్రభాతవార్త:

మణుగూరులో సోమవారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగసభకు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. వందలాది మంది కాంగ్రెస్, కార్యకర్తలు కార్‌లు, ఆటోలు, బస్సుల్లో సీఎం సభకు మణుగూరు వెళ్లారు. కాంగ్రెస్ జిందాబాద్, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనన్నల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. రేవంత్‌రెడ్డికి నాగలి బహుకరించేందుకు తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జారె జానకీరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, ఎల్‌డీఎం కోఆరినడనేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వర్లు, గంధం నరసింహారావు, భరత్, ఉండేటి శాంతిధన్, యూత్ కాంగ్రెస్ మధు, బట్టు ప్రవీణ్, వజ్జాల రాము, భావ్‌సింగ్, బట్టు లక్ష్మణ్, యూసుఫ్, సాంబయ్య, కామాచారి, బ్రహ్మాచారీలు పాల్గొన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి దీపాదాస్‌ను కలిసిన కొత్వాల

పాల్వంచ, మార్చి 11 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షిని మణుగూరులో ఉమ్మడి ఖమ్మం జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మణుగూరులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఇంచార్జితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రోహిత్ చౌదరిని కలిశారు. ఈకార్యక్రమంలో తుంబూరు దయాకర్‌రెడ్డి, మాజీ జెడీనపటీసీ యర్రంశెట్టి ముతనతయ్య, బదినద కిషోర్, నాయకులు కలిశారు.

ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు

ఖమ్మం రూరల్, మార్చి 11, ప్రభాతవార్త

మండలంలోని మద్దుపల్లిలో సోమవారం ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మైక్రో ఫైలేరియా క్రిమి రాత్రి సమయంలో యాక్టివ్‌గా ఉంటుంది కాబట్టి ఈ పరీక్షలు రాత్రి సమయంలో నిర్వహిస్తున్నామని హెల్త్ సూపర్ వైజర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం రాజ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశా వర్కర్లు పోతుల రూపిణి, గొడ్డుగొర్ల పుష్ప, రెంటాల శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా

తల్లాడ (వైరా,)మార్చి11,ప్రభాతవార్త: వైరా నియోజకవర్గ కేంద్రంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వర్కర్స్‌కు చెల్లించాల్సి పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని పంచాయతీ కార్మికులకు పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో వర్కర్లుగా పనిచేస్తున్న తమకు ఆరు నెలలుగా వేతనాలు అందడం లేదని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆరు నెలలుగా వేతనాలురాకపోవడంతో కార్మికుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని అన్నారు. గ్రామపంచాయతీ నిధులు లేక జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించి పంచాయతీ కార్మికులకు వేతనాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

సింగరేణి ప్రధాన కార్యాలయంలో మహిళా దినోత్సవం

కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:

సింగరేణి ప్రధాన కార్యాలయం హెచ్ఆర్‌డీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. జీఎం పర్సనల్ కవితానాయుడు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో జీఎం పర్సనల్ బసవయ్య, విశిష్ట అతిథిగా సరస్వతి బసవయ్య, ప్రముఖ నాట్య గురువు సీతాప్రసాద్‌లు పాల్గొని తమ సందేశాన్ని అందించారు. మహిళలు కుటుంబ పోషణలో పిల్లల అభివృద్ధిలో తమవంతు కృషి చేయాలని, కుటుంబ యజమాని తన విధి సక్రమంగా నిర్వహించడంలో మహిళలు కృతనిశ్చయంతో అలుపెరుగక పనిచేయాలని కోరారు. సమాజంలో ఆడవాళ్లు ధైర్య సాహసాలతో విపత్తులను ఎదుర్కొనాలని మహిళా సాధికారతకు కృషి చేయాలని, స్త్రీ ఒక వ్యక్తి కాదు శక్తి అని అభివర్ణించారు. సృష్టిలో ఆడ మగ వారి వారి విధులకు తగ్గట్టుగా సమానత్వం కలిగి మహిళామణులు అన్ని రంగాల్లో రాణించాలని సింగరేని నిర్వహించే ఉద్యోగనియామక పోటీ పరీక్షల్లో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సాధించారని వివరించారు. విశిష్ట అతిథులైన రిటైర్డ్ హెచ్ఎం వై.సరస్వతి బసవయ్య, ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారిణి సీతాప్రసాద్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో టి.శ్రీనివాసరావు, ఉమెన్స్‌డే ఆర్గనైజర్స్ కిరణ్మయి, సుమలత, డి.శారద, కే.రమ, విజయకుమారి, అరుణకుమారి, శైలజ, ఉష, మౌనిక, అరుణకుమారి పాల్గొన్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్లపై సమీక్షించిన సీఎండీ బలరాం

కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లపై, ఇవ్వాల్సిన నోటిఫికేషన్‌పై సీఎండీ బలరాం సమీక్షించారు. సోమవారం హెడ్డాఫీస్‌లో సీఎండీ ఛాంబర్‌లో గత నెలలో సింగరేణి సంస్థలో మొత్తం 321 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో భర్తీ చేసేందుకు మొదటి విడతగా 272 పోస్టుల భర్తీకి గత నెల 22వ తేదీన నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఆయా విభాగాల్లో ఖాళీగా ఉన్న 173 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు విడుదల చేసిన నోటిఫికేషన్‌లపై సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ సత్యనారాయణరావు, డైరెక్టర్ వెంకటేశ్వరరెడినడ, జీఎం పర్సనల్ బసవయ్యతో కలిసి చర్చించారు. త్వరితగతిన ఆయా విభాగాల్లో ఉన్న ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

పాల్వంచ అర్బన్, మార్చి 11 - ప్రభాతవార్త:

సుప్రీంకోర్టు యొక్క తీర్పును గౌరవిస్తూ ఎస్‌బీఐ ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలు వెల్లడించాలని సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా పాల్వంచ పట్టణంలోని ఎస్‌బీఐ ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడతూ... కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కారోనపరేట్లు పార్టీలకు ఇచ్చే ఫండింగ్ వ్యవహారాల్లో ఎలక్ట్రికల్ బాండ్ల విధానాన్ని తీసుకొచ్చి యధేచ్ఛగా కార్పోరేటర్లకు రెడ్ కార్పెట్‌లు పరుస్తూ ఇవాళ్ల దేశంలో అధికారంలోక ఉన్న పార్టీ వేల కోట్ల రూపాయలు ఫండింగ్ తీసుకుంటూ దేశ సంపదను మొత్తాన్ని బీజేపీ ప్రభుత్వం నరేంద్రమోడీ కార్పోరేటర్లకు దోచిపెట్టారన్నారు. ఇవాళ భారతదేశంలో ఒక పక్క వృద్ధిసాధిస్తూ ఉన్నామని చెప్తూనే 80 కోట్ల మంది భారతీయులను ఉచిత బియ్యం పంపిణీ చేస్తూ ఉన్నాం అని చెప్తున్నారని, అంటే బీజేపీ అధికారంలోకి రావడానికి అంటే ముందు సంపన్నులుగా ఉన్నటువంటి కార్పోరేటర్లను ఇవాలా ఆనాడు ఉన్న ఆస్తి కంటే నాలుగురెట్లు పెంపుదల అయ్యే విధంగా మోడీ చేశారని అన్నారు. వెంటనే ఎస్‌బీఐ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా మహిళా దినోత్సవం

పాల్వంచ అర్బన్, మార్చి 11 - ప్రభాతవార్త:

పాల్వంచలోని మధువన్ కన్వెన్షన్ హాల్‌లో సింధూతపస్వీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలను ఘనంగా సన్మానించారు. తర్వాత పాల్వంచ కళాకారులు న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు రంగస్థల నటుడు గాయకుడు బాషా, గాయకుడు మీరా, సిద్దులను సన్మానించారు. మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ టీఆర్ఎస్ నాయకుడు రాజుగౌడ్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

రాములోరి సన్నిధిలో..
ఇందిరమ్మ ఇండ్ల పథకం
ప్రారంభం

సీఎం రేవంత్ చేతులమీదుగా ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

రాముడిని దర్శించుకున్న సీఎం, డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు

రూ.22,500 కోట్లతో 4.50లక్షల ఇండ్ల నిర్మాణం

భద్రాచలం కరకట్ట రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు : సీఎం

సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు ఇది : డిప్యూటీ సీఎం భట్టి

ఇందిరమ్మ అభయహస్తం పథకంలో భాగంగా ఐదవ గ్యారెంటీ అయిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాద్రి రాముని సన్నిధిలో సోమవారం ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. రూ.22,500ల కోట్లతో 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల హర్షధ్వానాల మధ్య వెల్లడించారు. భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి కాపాడేందుకు రూ.500ల కోట్లతో కరకట్ట రిటైనింగ్ వాల్ నిర్మిస్తామని పేర్కొన్నారు. తొలుత భద్రాచలం వచ్చిన సీఎం ముందుగా భద్రాద్రి రాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీఎంకు సాంప్రదాయబద్ధ స్వాగతం పలికారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ధనసరి సీతక్కలతో పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, మహిళలు పాల్గొన్నారు.

మణుగూరు
మణుగూరు క్రైం
పినపాక
అశ్వాపురం
కరకగూడెం

ప్రజాదీవెన సభ సక్సెస్

-కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11 :

ప్రజాదీవెన పేరుతో కాంగ్రెస్ పార్టీ సోమవారం మణుగూరులో నిర్వహించిన బహిరంగ సభ సక్సెస్ అయింది. సీఎం రెవంత్‌రెడ్డి ముఖ్యతిథిగా పాల్గొని క్యాడర్‌లో జోష్ నింపారు. రాష్ట్ర ప్రజలు ఛీకొట్టిన కేసీఆర్‌కు సిగ్గు రాలేదని మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్

హయాంలో జరిగిన అవినీతిని ఎండగట్టారు. ఎవరైనా సరే మాతో గోకోవద్దని అన్నారు. పదేళ్ల కాలంలో ప్రజలను మాజీ సీఎం కేసీఆర్ అబద్దాలు, మోసాలతో మభ్యపెట్టారని అందుకే కేసీఆర్, బీఆర్ఎస్‌ను బొందపెట్టి తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తూర్పున

ఉన్న భద్రాచలం, మణుగూరులో ఇందిరమ్మ ఇళ్లు పథకం ప్రారంభించుకున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకు దేవాలయాలు అని అన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం తన దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం డిప్యూటి సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అందజేస్తుందన్నారు. మహబూబాబాద్ ఎంపీ సీటును గెలిపించాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలు అమలు చేస్తున్నామన్నారు. భద్రాద్రి రామచంద్రుని ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, తెల్లం వెంకట్రావ్, కోరం కనకయ్య, రాందాస్‌నాయక్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, తంబూరి దయాకర్‌రెడ్డి, పినపాక నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం దృష్టికి పాయం పలు సమస్యలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11 :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మణుగూరులో జరిగిన ప్రజాదీవెన సభలో పలు సమస్యలు తీసుకెళ్లారు. గోదావరి వరద ముంపు కాకుండా కరకట్ట నిర్మించాలని, వరద ముంపు బాధిత కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని కోరారు. పులుసుబొంత ప్రాజెక్టు నిర్మించడం వల్ల 10 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని అశ్వాపురం మండలంలో సీతారామా ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగు నీరు అందించాలని అన్నారు. మణుగూరు ఏరియాలో కొత్త బొగ్గు గనులు ఏర్పాటు చేడయం వల్ల నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతన చట్టం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ అన్ని సమస్యలు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు పరిశీలించి పరిష్కారం అయ్యేలా చూస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

ప్రజాదీవెన సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

అశ్వాపురం,మార్చి11,ప్రభాతవార్త

మణుగూరులో సోమవారం ఏర్పాటుచేసిన ప్రజాదీవెన సభకు మండలంనుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నిర్ణీత గడువులోగా అమలుచేసేందుకు సన్నాహాలు చేస్తూ త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మణుగూరులో ఏర్పాటుచేసిన ప్రజాదీవెన సభకు ప్రాముఖ్యత సంతరించుకుంది.సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రివర్గం హాజరవుతున్నందున ప్రజలు తండోపతండాలుగా స్వచ్ఛందంగా తరలివెళ్ళారు.

మల్లెలమడుగులో దోమల నివారణకు ఫాగింగ్

అశ్వాపురం,మార్చి11,ప్రభాతవార్త

మల్లెల మడుగు పంచాయతీలో దోమల నివారణకు సోమవారం సాయంత్రం ఫాగింగ్ చేపట్టారు. మండల పరిధిలోని మొండికుంట మల్లెలమడుగు రామ చంద్రాపురం నెల్లిపాకబంజర గ్రామాలను ఆనుకొని వున్న మాగాణి భూములలో రైతులు యాసంగి సాగు చేయడంతో దోమలు విపరీతంగా వున్నాయి.మల్లెలమడుగు ప్రజలు దోమలను నివారించేందుకు సాయంత్రంవేళలో ఫాగింగ్ చేపట్టాలని ప్రత్యేక అధికారి తహశీల్దార్ బి స్వర్ణకు తెలియజేయగా స్పందించిన ఆమె పంచాయతీ సెక్రటరీ జ్యోతిరెడ్డికి ఫాగింగ్ చేపట్టాలని సూచించగా పంచాయతీ సిబ్బంది ఫాగింగ్ చేపట్టారు.

అడవిలో మంటలు వ్యాప్తి చెందకుండా రక్షణచర్యలు

అశ్వాపురం,మార్చి11,ప్రభాతవార్త

అశ్వాపురం పారెస్ట్ రేంజ్ పరిధిలోని మామిళ్ళవాయి వెంకటాపురం తుమ్మలచెరువు మొండికుంట సమీపంలోని అడవులలో వేసవికాలం మంటలు చెలరేగకుండా వుండేందుకు ఫారెస్ట్ అధికారులు రక్షణచర్యలు చేపట్టారు.అందులో భాగంగా తుమ్మలచెరువు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ ఫైర్ బ్లోయర్‌సహాయంతో అడవులలోని దారుల మధ్యవున్న ఎండుటాకులను శుభ్రపరిచారు.దారులలో పడివున్న ఎండుటాకుల ద్వారా నిప్పు అటు నుండి ఇటు,ఇటు నుండి అటు మంటలు వ్యాప్తి చెందకుండా వుండేందుకు చీపురుతో ఊడ్చినట్లుగా ఫైర్ బ్లోయర్‌తో శుభ్రపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు జాతీయసంపదని అడవులకు నిప్పుపెట్టడం నేరమని నిప్పు ద్వారా అడవిలోని జంతువులకు పక్షులకు తీరని హాని జరుగుతుందని ఒకచోట నిప్పు పడితే అడవి అంతా అంటుకుంటుందని అడవిలో నిప్పును ఆర్పడం అసాధ్యమవుతుందని అన్నారు.అడవిలో ఎక్కడ నిప్పు మంటలు కనిపించినా 9666764655నెంబర్‌కు సమాచారం అందజేయాలని తెలిపారు.

అడిషనల్ డిసిపి అడ్మిన్‌గా బాధ్యతలు స్వీకరణ

-నరేష్ కుమార్

క్రైం ఖమ్మం,మార్చి11,ప్రభాతవార్త:-

అడిషనల్ డిసిపి అడ్మిన్‌గా ఏ.నరేష్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల జారీ చేసిన బదిలీల ఉత్తర్వుల నేపథ్యంలో జయశంకర్ భూపాల్ నుండి బదిలీపై ఖమ్మం అడిషనల్ డిసిపిఅడ్మిన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

స్పెషల్ బ్రాంచ్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వెంకటేష్

క్రైం ఖమ్మం,మార్చి11,ప్రభాతవార్త:-

ఖమ్మం స్పెషల్ బ్రాంచ్ ఏసిపిగా ఎన్.వెంకటేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

విత్తనోత్పత్తి రైతులు శాస్త్రవేత్తలతో ముఖాముఖీ

రాష్ట్ర సంచాలకులు రఘురాంరెడ్డి

రఘునాధపాలెం,మార్చి11, ప్రభాతవార్త:-

రఘునాధపాలెం మండలం గణేశ్వరం గ్రామంలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విత్తనోత్పత్తి రైతులు శాస్త్రవేత్తలతో రాష్ట్ర పరిశోధన విభాగం సంచాలకులు డా.పి.రఘురాంరెడ్డి ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ బృందం పెసర,విత్తన ఉత్పత్తి కేంద్రాలను సందర్శించారు.అనంతరం జరిగిన సమావేశానికి మండల వ్యవసాయాధికారి ఇంటూరు భాస్కర్‌రావు అధ్యక్షత వహించారు.గణేశ్వర గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో రఘురాంరెడ్డి మాట్లాడుతూ పెసర,మినుము,విత్తనాల తీరు తెన్నులు రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు సలహాలు రైతులు అడిగిన సందేహాలతో నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన అధికారి డా.రుక్మిణి వరంగల్ మల్యాల కృషి విజ్ఞానం శాస్త్రవేత్తలు కూడా మాట్లాడారు.అవగాహన సమావేశంలో ఖమ్మం డివిజన్ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు వైరా శాస్త్రవేత్తలు, వరంగల్ డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ఎందరో అభాగ్యులకు అండగా వైరా లయన్స్‌క్లబ్

తల్లాడ (వైరా,)మార్చి11,(ప్రభాతవార్త:

సమాజంలో ఎంతోమంది దారిద్ర్యానికి దిగువున జీవనం కొనసాగిస్తున్నారని, ఎందరో అభ్యాగలు అండగా నిలుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వైరా లయన్స్‌క్లబ్ ప్రజాదరణ పొందుతుందని ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ బాబు బయన్న పేర్కొన్నారు. వైరాలోని నిమిషాంబిక కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగిన లగడపాటి రీజియన్ మీట్‌లో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. అట్టడుగున నిరుపేదలకు విశిష్ట సేవలందించి వారిని సమాజంలో గుర్తింపు తీసుకురావడానికి వైరా లయన్స్‌క్లబ్‌లు అవిశ్రాంతంగా కృషి చేస్తుందనానన్నరు. నిరుపేదలకు, రోగులకు, విద్యార్థులకు, వికలాంగులకు, కంటి చూపు కోల్పోయిన వారికి పలు రీతిలో లయన్స్‌క్లబ్ సేవలందిస్తుందని, ఎంతోమందికి తోడ్పాటు అందిస్తుందని ఆయన అన్నారు. అనంతరం జిల్లా 320ఈ గవర్నర్ శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోనే వైరా లయన్స్‌క్లబ్ వివిధ రకాల సేవలందించి గత 15 సంవత్సరాలుగా అంతర్జాతీయ సానతయిలో కూడా మన్ననలు పొంది ఎన్నో అవార్డులు అందుకఉందని అన్నారు. గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ టు నంబూరి మదుసూదన్‌రావులు మాట్లాడుతూ పుతుంబాక కృష్ణమూర్తి స్థాపించిన నాటి నుండి ఈనాటి వరకు గత 15 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు పర్మినెంట్ ప్రాజెక్టులు క్లబ్ చేపట్టిందని అన్నారు. విద్యార్థులకు చేయూతనిచ్చి వారిని జీవితాలు స్థిరపడేటట్లు చేసిందని క్లబ్ ద్వారా సేవలందుకున్న విద్యార్థులు

మరల వారు ఇంకొకరు సేవ చేయడానికి వీలు కల్పించామని అన్నారు. సేవా కార్యక్రమాల్లో సమాజం సేవలు అందించే సంస్థ ఏదైనా ఉందంటే అది ఒక లయన్స్‌క్లబ్ ప్లాట్ ఫామ్ మాత్రమేనని వారు పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా చేసిన అధ్యక్షులు అందరూ మంచిగా పనిచేసే సేవలందించారని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా అనేక మందికి జీవనోపాధి కల్పించడానికి కుట్టుమిషన్లు అందిస్తున్నామని, విద్యార్థులకు లాప్టాప్‌లు రాయితీతో అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మనిషి సమాజంలో ఏదో ఒక సేవ చేసినప్పుడే తృప్తి కలుగుతుందని, పేద ప్రజలకు సహాయం చేసేందుకు ప్రతి ముందుకు రావాలని సూచించారు. రీజియన్ మీట్‌లో ముఖ్యఅతిధి చేతుల మీదుగా నిరుపేద మహిళలకు 5 కుట్టుమిషన్‌లు, రెండు తోపుడు బండ్లు అందించారు. అనంతరం జిల్లాలను 9 క్లబ్‌లు ఫొటో ఎగ్జిబ్యూషన్ ప్రదర్శించారు. వైరా లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ బ్యానర్ ప్రజెంటేషన్ అందరిని ఆకట్టుకుంది. అనంతరం ఫొటో ఎగ్జిబ్యూషన్ పరిశీలించి ముఖ్య అతిధులు పరిశీలించారు. క్లబ్‌ల అవార్డులను క్లబ్‌లకు మెమెంటోలను రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు చేతుల మీదుగా అందించారు. అనంతరం లగడపాటి ప్రభాకర్‌రావు దంపతులను ఘనంగా సన్మానించారు. రీజియన్ మీ్ త్రీ కార్యక్రమంలో జిల్లా గాట్ అంబాసిడర్‌లు డాక్టర్ యానాల మోహన్‌రెడ్డి, దారా కృష్ణారావు, మోత్కూరి మురళీధర్‌రావు, యాచవరపు రంగారెడ్డి, రీజియన్ మీట్ కోఆర్డినేటర్ జిఎంటి వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా సెక్రటరీ సాతులూరి సత్యనారాయణ, సతీష్‌కుమార్, కోడే కొమ్మినేని భారతి, జీఎస్టీ కోఆరినడనేటర్ జెల్ల దశరథ్, జీఈటి కోఆర్డినేటర్ శివశంకర్, సింహాద్రి, వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు, గ్రేట్ విజన్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి, రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, జోన్‌లో ఉన్న 9 క్లబ్‌ల సభ్యులు బాధ్యులు, జోన్ చైర్మన్‌లు, రీజియన్ సెక్రటరీ ఏడునూతల బుచ్చిరామారావు, వనమా విశ్వేశ్వరావు,నూకల శ్రీనివాసరావు, కొత్తా వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, నాగమల్లేశ్వరి, నాగేశ్వరరావు, గద్దె నీరజ, చింతలపూడి వెంకటేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, మరికంటి గోపాల్, మరికంటి శివ, అబ్బూరి రమేష్, డాక్టర్ కోటయ్య, మాదినేని దుర్గాప్రసాద్, ఏపూరి రాజారావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయి, డాక్టర్ కాపా చంద్రకళ, వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు, జిల్లా

వైరా లయన్స్‌క్లబ్‌లకు అవార్డుల పంట

ఉత్తమ క్లబ్‌లుగా వైరా లయన్స్‌క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్

తల్లాడ (వైరా,)మార్చి11,(ప్రభాతవార్త:

ఉత్తమ సేవలకు గాను వైరా లయన్స్‌క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్‌లకు 20 సేవా అవార్డులు లబించాయి. జులై నుండి ఫిబ్రవరి వరకు వైరా లయన్స్‌క్లబ్ 350 పైగా కార్యక్రమాలు గ్రేట్ విజన్ క్లబ్ 120కి పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి రీజియన్3లోనే నెంబర్‌వన్ క్లబ్‌లుగా నిలిచింది. క్యాలెండర్ ఈవెంట్స్ డయాబెటిస్ ఎన్విరాన్మెంట్ హంగర్ రిలీఫ్ ఉచిత మెగా వైద్యశిబిరం హరితహారం, కంటిచికిత్సలు , మొక్కలు నాటడం, పేదలకు ఆర్థిక సాయం, విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సాయం, రాయితీతో కుట్టుమిన్‌లు, విద్యార్థులకు లాప్టాప్‌లు, వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ దితర సేవా కార్యక్రమాలతో పాటుగా ఉత్తమ క్లబ్‌గా వైరా లయన్స్‌క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్ ఉత్తమ అధ్యక్షులుగా పెనుగొండ ఉపేందర్‌రావు, వుంద్రు వరలక్ష్మి, ఉత్తమ సెక్రటరీగా అబ్బూరి రమేష్, కొరకొప్పుల దివ్య, ఉత్తమ కోశాధికారిగా చింతలపూడి వెంకటేశ్వరరావు అందుకున్నారు. ఆదివారం నిమిషాంబిక కళ్యాణ మండపంలో జరిగిన లగడపాటి రీజియన్ మీట్‌లో రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, రాజ్యలక్షినమ చేతుల మీదుగా ఈ అవార్డులను అందించారు. అనంతరం రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ రీజియన్‌లో ఉన్న క్లబ్‌లన్నీ మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాయని, మెంబర్‌షిప్ గ్రోత్‌లో వైరా లయన్స్‌క్లబ్,తల్లాడ క్లబ్, ఖమ్మం మెయిన్ క్లబ్‌లు కృషి చేస్తున్నాయని అన్నారు. 8 నెలల కాలంలో చేసిన కార్యక్రమాలకు గాను రీజియన్‌లో ఉన్న క్లబ్‌లు సేవా కార్యక్రమాలకు అవార్డులు అందించామని తెలిపారు. రాబోయే నాలుగు నెలలపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లాలోని నెంబర్‌వన్ స్థాయిలో ఉండాలని ఆయన క్లబ్ అధ్యక్షులకు సూచించారు. పర్మినెంట్ ప్రాజెక్టులకు కృషి చేయాలని

తెలిపారు. ఉత్తమ జోన్ చైర్మన్‌లుగా డిపిసి.రావు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, చలువాది నగేష్‌లకు అవార్డులను అందించారు. వైరా లయన్స్ క్లబ్‌లకు జిల్లాలో రీజియన్3లో ఉన్న క్లబ్‌లకు జిల్లాలో రీజియన్3లో ఉన్న క్లబ్‌లకు అవార్డులు రావడం పట్ల గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరి మధుసూదన్‌రావు జిల్లాల క్లబ్‌లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజన్ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, కొమ్మినేని శివప్రసాద్, కొమ్మినేని భారతి, రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున్‌రావు, కొత్తా వెంకటేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, నాళ్ళ నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరి, గద్దె నీరజ, డాక్టర్ కాపా చంద్రకళ, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయి తదితరులు అభినందనలు తెలియజేశారు.

ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే వెల్లడించాలి

కొణిజర్ల,మార్చి11,(ప్రభాతవార్త:

ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే వివరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పిలుపులో భాగంగా కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కొణిజర్ల ఎస్‌బిఐ బ్యాంకు ఎదుట ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే వెల్లడించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి క్రిష్ణ మాట్లాడుతూ ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్‌బిఐ పాటించాల్సిందేనని సిపిఎం డిమాండ్ చేసింది. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెబుతూ ఈ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటిని మార్చి6లోగా ఎన్నికల కమీషన్ అందజేయాలని సుప్రీంకోర్టు ఇచ్చినా కూడా ఆట్టి ఆదేశాలను అమలు చేయడంలో ఎస్‌బిఐ బ్యాంకులు విఫలమయ్యాయని, ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలన్ని ఎస్‌బిఐ అందజేసేలా సుప్రీంకోర్టు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సుప్రీంకోర్టు చెప్పినా బేఖాతరు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుమల్లి కుటుంబరావు, మంగా చెన్నారావు, మోత్కూరి వెంకటేశ్వర్లు, దుగ్గినేని అజయ్య, చింతనిప్పు నర్సింహారావు, మహిబూబ్‌ఆలి, కావూరి సత్యం, జట్ల ఆనందరావు, చిన్నగోపతి రైతులు పాల్గొన్నారు.

ఇల్లెందు పురపాలకాభివృద్ధికి నిధులు కేటాయించండి -సీఎంకు వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే, చైర్మెన్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పురపాలకం సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలంటూ సీఎం రేవంత్‌రెడ్డిని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు కోరారు. సోమవారం మణుగూరులో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభానికి విచ్చేసిన సీఎంను కలిసి వినతి పత్రం అందజేశారు. ముందుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు చైర్మెన్‌ను సీఎం రేవంత్‌రెడ్డికి పరిచయం చేయగా అనంతరం ఇల్లెందు పట్టణంలో నెలకొన్న అభివృద్ధి చేయాల్సిన అంశాలపై సీఎంకు వివరించారు. పెండింగ్‌లో ఉన్న మల్టీయుటిలిటీ సెంటర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణపనులు నిలిచిపోయినందున వాటి నిర్మాణాలు పూర్తయ్యేందుకు నిధులను కేటాయించాలని విన్నవించారు. అధేవిధంగా పట్టణ నడిబొడ్డున ఉన్న బుగ్గవాగు ప్రక్షాలన పనులకు, చెరువుకట్ట అభివృద్ధికి, చెరువుపూడికతీత పనులను చేపట్టేందుకు చొరవచూపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవించినట్లు తెలిపారు. పట్టణ క్రమబద్దీకరణలో బాగంగా 76జీవోకు దరఖాస్తు చేసుకుని సర్వే పూర్తయిన వారికి ఇళ్లపట్టాల మంజూరికి చొరవచూపాలని విన్నవించినట్లు తెలిపారు. సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని వెంటనే నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఎలక్టరోల్ బాండ్ల వివరాలను అందించడంలో ఎస్‌బిఐ విఫలం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఎలక్టరోల్ బాండ్లు రాజ్యాంగ్ విరుద్దమని సుప్రీం కోర్ట తీర్పును

ఇచ్చినప్పటికీ వాటిని బహిర్గతం చేయడంలో ఎస్‌బిఐ విఫలమైందని సీపిఎం మండల నాయకులు తాళ్లూరి కృష్ణ ఆరోపించారు. ఈ మేరకు సిపిఎం పార్టీ పిలుపు మేరకు స్థానిక ఎస్‌బిఐ బ్యాంకు ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్టరోల్ బాండ్ల వివరాలను వెల్లడించడానికి మరింత సమయం కావాలని పేర్కొనడం వెనుక అనేక అనుమానాలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాతనే వెల్లడించేందుకే పక్కా వ్యూహంతో బాండ్ల వివరాలను వెల్లడించడం లేదని మండిపడ్డారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో మార్చి 6లోగా బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్‌కు అందించడంలో విఫలమైందని పేర్కొన్నారు. భాజపా ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే బాండ్ల వివరాలను వెలువరించకుండా కుట్ర చేస్తుందని ఆరోపించారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వెంటనే ఎస్‌బిఐ ఎలక్టరోల్ బాండ్ల వివరాలను వెల్లడిండాలని డిమాండ్ చేశారు. భాజాపాను రానున్న ఎన్నికల్లో ఓడించేందుకు సీపీఎం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం మోహన్‌రావు, సంతోష్, కౌసల్య, కోటమ్మ, వెంకన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

జీరో బిల్లు కోసం జనాల బారులు

ప్రజాపాలన సేవా కేంద్రంలో గందరగోళం.?

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో గృహజ్యోతి జీరో కరెంట్ బిల్లు కోసం దరఖాస్తు దారులు బారులు తీరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద తెల్లరేషన్ కార్డు దారులకు 200ల లోపు యూనిట్‌లు వచ్చిన వారికి ఉచిత విద్యుత్ ప్రకటించింది. అయితే ప్రజలు ప్రజాపాలన ఆరు గ్యారెంటీ గ్రామ సభలో పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. తదనంతరం గత నెల మీటర్ రిడింగ్ సమయంలో విద్యుత్‌శాఖ అధికారులు వివరాలు కూడా నమోదు చేసుకున్నారు. అయితే ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారందరికి మార్చి నెల జీరో బిల్లు వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. కొద్దిమందికే 200ల యూనిట్‌ల లోపు వారికి జీరో కరెంట్ బిల్లు రాగా చాలా మందికి రాలేదు. ఈ నేపధ్యంలో ప్రభుత్వం జీరో బిల్లు రాని వారు

కంగారు పడవద్దని రేషన్ కారు ్డ ఉండి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారు స్థానిక మండల పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజాపాలన కౌంటర్‌లో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు జీరో బిల్లు రాని పేదలు అనేక మంది మండల పరిషత్ కార్యాలయానికి బారులు తీరారు. తెల్లరేషన్‌కార్డు, ప్రజాపాలన గ్రామ సభకు సంబంధించిన జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, కరెంట్ బిల్లు జిరాక్స్‌లతో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో అందించారు. అయితే అలా దరఖాస్తు ఇచ్చిన వారికి ఓటిపి వస్తుందని తద్వారా వివరాలు నమోదు చేయడం జరుగుతుందని చెబుతున్నప్పటికి ముందుగా దరఖాస్తులు ఇచ్చిన చాలా మందికి అట్లాంటి ఓటిపిలు ఏమీ రాకపోవడంతో లబ్దిదారుల్లో గందరగోళం నెలకొంది. దీంతో ఎంపిడిఓ కార్యాలయానికి వివరాల కోసం బారులు తీరారు. మరోపక్క జీరో బిల్లు రాని దాదాపు 600లకు పైగా పేదలు తిరిగి దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. దీనిపై అధికార యంత్రాంగం జీరో బిల్లు రాని వారికి స్పష్టమైన సమాచారం ఇవ్వాలని లేకుంటే కరెంట్ బిల్లు గడువు తేదీ దాటితో ఫెనాల్టీల రూపంలో మరింత అధికంగా బిల్లులు చెల్లించే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా సంబంధిత అధికారులు దరఖాస్తు దారులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

అశ్వారావుపేట అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త:

ఒకటో తేదీన ఉద్యోగులకు వేతనాలు చెల్లించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు గడ్డం జ్ఞానేశ్వర్, గంగాధర్‌ల ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను గౌరవిస్తూ సకాలంలో జీతాలు చెల్లించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సంఘ అధ్యక్షులు వెంకన్న, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో పూరిళ్ళు దగ్ధం

అశ్వారావుపేట అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పూరిళ్లు దగ్గమైంది. పేట పంచాయతీ పరిధిలోని మెరుపు కాలనీకి చెందిన పొట్టెళ్ళ పోలయ్యకు చెందిన పూరిళ్ళు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూర్తిగా దగ్ధం అయింది. ఈ ప్రమాదంలో ఇంట్లో గల గ్యాస్ సిలెండర్ పేలడంతో గృహోపకరణాలు కాలిబూడిద అయ్యాయి. ఎగిసి పడుతున్న మంటలను స్థానికులు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి లాభం లేకుండా పోయింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో గృహోపకరణాలతో పాటు నగదు, బంగారం పూర్తిగా కాలిపోగా బాధితుడికి కట్టుబట్టలే మిగిలాయి.

సిఎం సభకు తరలిన మహిళలు

అశ్వారావుపేట రూరల్, మార్చి 11 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాదీవెన సభకు అశ్వారావుపేట మండలం నుండి భారీగా మహిళలు వెళ్ళారు. సిఎం జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల గ్యారెంటీ పథకానికి శ్రీకారం చుట్టేందుకు గాను ఏర్పాటు చేసిన సభకు అశ్వారావుపేట మండలం నుండి మహిళలు భారీగా తరలివెళ్ళారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్ నుండి ప్రత్యేక బస్సులో గ్రామ దీపికలు, గ్రామ సమాఖ్య సభ్యులు వెళ్ళడం జరిగింది.

విద్యారంగ సమస్యలపై స్పందించాలి

అశ్వారావుపేట రూరల్, మార్చి 11 ప్రభాతవార్త:

విద్యారంగ సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలని పిడిఎస్‌యు నాయకురాలు కె సంధ్య, కంపాటి పృధ్వి డిమాండ్ చేశారు. మైనింగ్ యూనివర్శిటీని బలోపేతం చేయాలని, భద్రాచలం కేంద్రంగా లా కాలేజీ ఏర్పాటు చ ఏయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ప్రభుత్వ ఇంటర్ కాలేజీ విద్యార్థులకు మద్యాహ్నభోజన పథకం అమలు చేయాలని కోరారు.

మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులు భారం తగ్గించాలి

ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలి

తల్లాడ (వైరా,),మార్చి11,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో పెంచిన ఇంటి పన్నులు భారం తగ్గించాలని, నిర్మాణం మధ్యలో నిలుపుదల చేసిన సిసి రోడ్లు డ్రైనేజీ పూర్తి చేయాలని, ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని, తెల్లరేషన్‌కార్డులు లేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వైరా రింగు రోడ్డు నుంచి ప్రదర్శన నిర్వహించి మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి

వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీ పరిధిలో లేనివిధంగా వైరా మున్సిపాలిటీలో ఇంటి పన్నులు భారీగా పెంచి బలవంతంగా వసూలు చేయడం సరికాదని అన్నారు. రెండు గదులు, రేకులు ఇంటికి వేలాది రూపాయలు వసూలు చేయడం, మున్సిపాలిటీ పాలకవర్గంతో చర్చ లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం భవన్ యాప్ ద్వారా ఇంటి పన్నులు నిర్ణయం చేయడం వలన అధిక భారం పడిన ప్రజలు వందలాది మంది రోజు మున్సిపాలిటీ చైర్మన్, కమీషనర్, అధికారులు దగ్గరకు వచ్చి విన్నవించినా మా చేతుల్లో లేదని పన్నులు వసూలు చేయడం సరికాదని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు భారం తగ్గించే వరకు ఉద్యమం కొనసాగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా పోరాటంలో కలిసిరావాలని బొంతు రాంబాబు, కట్టా కృష్ణార్జున్‌రావు, ముళ్ళపాటి సీతారాములు పిలుపునిచ్చారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో శాసనసభ ఎన్నికలకు ముందు నిర్మాణం చేపట్టి మధ్యలో నిలుపుదల చేసిన సిసి రోడ్లు డ్రైనేజీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నరోడ్డు తవ్వి కంకర రాళ్ళు పోయడం వలన ప్రజలు నడవలేని స్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రేస్ పార్టీ వాగ్దానం ప్రకారం ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తెల్లరేషన్‌కార్డ లేని వారికి కూడా వర్తింపజేయాలని కోరారు.

దశదిన కార్యక్రమంలో పాల్గొన్న తాటి

దమ్మపేట, మార్చి 11 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో సోమవారం జరిగిన దశదిన కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. దమ్మపేటలోని మాడా సత్యనారాయణ ఇటీవల మరణించగా సోమవారం దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాటి పాల్గొని సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి వెంకట రామారావు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం:

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఎంపిటిసి సత్యవరపు తిరుమల సోమవారం సాయంత్రం ఆర్థిక సహాయం చేశారు. గ్యాస్ లీక్ అయి పూరిళ్లు దగ్ధం అయి సర్వం కోల్పోయిన కుటుంబాన్ని ఎంపిటిసి పరామర్శించి రూ.1000ల నగదు, 25కేజీల బియ్యంను అందజేశారు. ఇందిరమ్మ గృహం మంజూరికి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో మాట్లాడి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

ఇంటి పన్నులు రివైజ్ చేస్తాం

తల్లాడ (వైరా,),మార్చి11,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ ఆఫీస్ వదనద సిపిఎం, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలు ఆందోళన చేయడంతో విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ కమీషనర్ వేణు ధర్నా వద్దకు మున్సిపాలిటీ పాలకవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం ఇంటి పన్నులు రివైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, దారెల్లి పవిత్రకుమారి, తడికమళ్ళనాగేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, సిపిఎం వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, నాయకులు మచ్చా మణి, చింతనిప్పు చలపతిరావు, గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, రాచబంటి బత్తిరన్న, తూము సుధాకర్, బాజోజు రమణ, గుడిమెట్ల మోహన్‌రావు, మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం రావు, గంటా ప్రసాద్‌రావు, ఓర్సు సీతారాములు, తోట కృష్ణవేణి, పావగంటి రాంబాబు, పారుపల్లి శ్రీనాధ్‌బాబు, వడ్లమూడి మధు, చిత్తారు మురళి, షేక్ నాగుల్‌పాషామైఖేల్,నాగరాజు పాల్గొన్నారు.

పనిచేయనిబోరుతో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ఆదివాసీలు

సదూరంలో గల ఇసుక చలమ నీరు త్రాగునీరు

కారేపల్లి, మార్చి 11,, ప్రభాతవార్త :

కారేపల్లి ఆదివాసి కుటుంబాలకు బోరు నీరే మంచినీరుగా వినియోగించుకోని జీవనం కొనసాగిస్తున్నారు ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్న 25 ఆదివాసి కుటుంబాలు నేడు బోరు మరమ్మతులకు నోచుకోవడంతో త్రాగేందుకు నీరు లభించక రెండు కిలోమీటర్ల దూరంలోని వాగు వద్దకు వెళ్లి చెలిమి తీసి ఆ నీరును త్రాగునీరుగా వినియోగించుకుంటున్నా వైనం ఇది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం ఎర్రబోడు సమీపంలోని ఊటవాగు వద్ద నివసిస్తున్న వలస ఆదివాసీలు నీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. సుమారు 25

సంవత్సరాల క్రితం చత్తీస్గడ్ రాష్ట్రం నుండి వలస వచ్చి ఊటవాగు సమీపంలో గూడెం ఏర్పాటు చేసుకొని, కూలి నాలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న ఆదివాసీలకు గూడెంలో నీటి సౌకర్యం లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు ఎప్పుడో ఐటీడీఏ పీవో వేయించిన ఒకే ఒక బోర్ పనిచేయకపోవడంతో ఆదివాసీల నీటి కష్టాలు వర్ణనాతీతం, ఆదివాసి గూడెం నుండిర ఎండు కిలోమీటర్ల దూరం కాలినడకన రాళ్ళరప్పల ముళ్ళ బాటలో వెళ్లి అక్కడ ఉన్న ఒక చలమ నుండి నీరు తోడుకొని, వస్తుండడంతో వారికి పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి, ఆ చలమలో సైతంసరిగా నీరు లేక, ఆ నీరు ఊరేంతవరకు గంటల తరబడి ఉండి, నీటిని తీసుకొని కాలినడకన వస్తున్నారు. గూడెం పెద్దలు కుంజ సమ్మయ్య, మడి సోమయ్య మడి లక్ష్మణ్‌లు విలేకరులతో మాట్లాడుతూ తమ గూడెంలోని 21 కుటుంబాలు నీటి ఎద్దడితో బాధపడుతున్నాయని, ప్రభుత్వం తమకు నీటి సౌకర్యం కల్పించాలని తమ ఆవేదన వ్యక్తం చేశారు.

ముగిసిన కోటిలింగాల జాతర

కారేపల్లి,మార్చి 11,, ప్రభాతవార్త :

మహాశివరాత్రి సందర్భంగా సింగరేణి మండలం పోలంపల్లి పంచాయతీ పరిధిలో గల మూడు రోజులపాటు జరిగిన కోటిలింగాల జాతర ముగిసింది ఆలయ చైర్మన్ చీమల కృష్ణయ్య ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. కోటిలింగాల జాతర మొత్తం ఆదాయం మూడు లక్షల ఐదు వేల రూపాయలు వచ్చాయి వీటిలో కానుకల ద్వారా వచ్చిన హుండీ ఆదాయం 1,26,000 రూ రాగా ,టికెట్లు, దుకాణాలు, ఇతర ఆదాయాలు కలిపి 1,79,000రూపాయలు వచ్చాయి. జాతరకు సంబంధించి మొత్తం 2,19,000 రూపాయలు ఖర్యయ్యాయి, జాతర ద్వారా ఆలయానికి 86 వేల రూపాయల ఆదాయం సమకూరింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చీమల కృష్ణయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లకు భక్తులందరూ సంతృప్తి వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో జమాలపల్లి నుంచి కోటిలింగాలు వరకు రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేపడితే జాతరతో పాటు మిగిలిన సమయాలలో సైతం రైతులకు ఈ ప్రాంత ప్రజలకు అనుకూలంగా ఉంటుందని ఈ దిశగా ప్రజాప్రతినిధులు ఆలోచించాలని కోరారు. భవిష్యత్తులో సైతం ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు తన శక్తివంచ లేకుండా కృషి చేస్తానన్నారు. జాతర విజయవంతంగా జరిగేందుకు కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రజలకు ప్రతి ఒక్క అధికారులకు

పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వర్ష మోహన్, ఈసం వెంకటేశ్వర్లు, చీమల కృష్ణ, కల్తి బాబు, ఎసాల రాంబాబు, చీమల వీరస్వామి, సురబాక కృష్ణ పొదెనం సంపత్, పోదెం సాయి, సురాబాక రాము, దస్రు, ఈసం సురేష్, పూణెం శివరాం, పోలంపల్లి ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

చీమలపాడు గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన

- జీవన పోరాటంలో రెండు కుటుంబాల వ్యధ- ఘటనకు బాధ్యులైన బిఆర్ఎస్ పార్టీ ప్రేక్షక పాత్ర
- చంటి పిల్లలతో భారంగా మారిన కుటుంబ పోషణ-బాధిత కుటుంబాలకు పునరావాసమేది

ఎమ్మెల్యే ముందు బోరున విలపిస్తున్న బాధితులు

కారేపల్లి,మార్చి 11, ప్రభాతవార్త :

చీమలపాడు సిలిండర్ పేలుడు ఘటనకు జరిగి సంవత్సరం కావస్తున్నది ఆ సంఘటన గుర్తు తెచ్చుకుంటేపెద్దోళ్ల ఆర్భాటానికి పేదిళ్లలో పీనుగలెళ్లాయి నాయకుల మెప్పుకోసం అనుచరుల ఆత్యుత్సాహం నలుగురు అభాగ్యులను పొట్టనబెట్టుకుంది. ఎగిసిన మంటలు భారీ పేలుళ్లు తెగిపడ్డ కాళ్లు, చేతులు చెల్లా చెదురుగా మాంసపు ముద్దలు వెరసి చీమలపాడు చిగురుటాకులా వణికిపోయింది అసలు ఏం జరుగుతుందో తెలిసేలోపే బడుగుల బతుకులు బుగ్గై పోయాయి గ్యాస్ పేలుడు విస్పోటనానికి భీతావహ పరిస్థితులు నెలకోనగా తేరుకునేలోపే రక్తపు మడుగుల నడుమ తెగిపడ్డ అవయవాలలో ఏడుగురు క్షతగాత్రులయ్యారు ఘటనా స్థలంలో ఒకరు ఖమ్మం ఆస్పత్రిలో మరోకరు హైదరాబాద్ తరలిస్తుండగా మరో ఇద్దరు మృతిచెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఇంత తీవ్రంగా సంఘటన జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన ఘటనకు సంబంధించి సమగ్ర విచారణ జరిపించడంలో ఆనాటి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సర్వత్రా విమర్శలు వస్తున్న క్రమంలో మృతి చెందిన కుటుంబాలను కొంత ఆర్థిక సహాయం అందించిన తీవ్ర గాయాల పాలైన కుటుంబాలను పూర్తిగా విస్మరించింది గాయాల పాలైన కుటుంబాలకు పునరావాసం చూపెట్టాల్సిన గత ప్రభుత్వం తమకు ఎందుకులే

అని ఉదాసీనంగా వ్యవహరించడం నేడు ఆ కుటుంబాల పరిస్థితి హృదయ విధారకంగా మారింది అప్పటి ప్రభుత్వం గామాల పాలైన కుటుంబానికి ఉపాధి అవకాశం కల్పించడంతో పాటు ఆర్థిక సహకారం అందిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలుగా మారాయి ఖమ్మం జిల్లా సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటనలో నలుగురు మృతి చెందడంతో పాటు పలువురికి గాయాలైన సంఘటన విధితమే. వాస్తవానికి ఈ ఘటనకు పూర్తి బాధ్యత బిఆర్ఎస్ పార్టీ దేనని స్పష్టంగా అర్థం అవుతున్న తమకేమీ పట్టనట్లు మృతుల కుటుంబాలకు కొంత పరిహారం అందజేసి తీవ్ర గాయాల పాలై రెండు కాళ్లు పోయిన బాధితులను విస్మరించడం విచారకరం ఆ ఘటనలో వెంకటయ్య తండాకు చెందిన ఆంగోత్ కుమార్ ఒక కాలు తోలగించగా రేలకాయలపల్లి పంచాయతీ గ్రామానికి చెందిన భాస్కర్ కాలు తొలగించడం జరిగింది ఈ రెండు కుటుంబాల పోషణ భారం అంతా అవయవాలు పోగొట్టుకున్న బాధితులే కావడంతో భార్యా పిల్లల పరిస్థితి దయనీయంగా మారింది ఇటివల వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్

తవిసపాడు గ్రామానికి విచ్చేసినప్పుడు బాధిత తేజావత్ భాస్కర్ కుటుంబం తమకు కృత్రిమ కాలు ఏర్పాటు చేయాలని ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు కుటుంబం పోషణ భారంగా మారిందని ప్రభుత్వ సహాయ సహకారాలపైనే తాము పూర్తిగా ఆధారపడి ఉన్నామని ముందు బోరున విలపించారు సాధ్యమైనంతవరకు పింఛన్ ఏర్పాటుతో పాటు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు గాయాలసమయంలో ఇరువురు ఆసుపత్రులలో వైద్యం పొందిన విషయం విధితమే కాగా కృత్రిమ కాలు ఏర్పాటుకు ఆసుపత్రులలో బిల్లు చెల్లించలేదని కారణంగా వారికి కృత్రిమ కాళ్లు ఇవ్వకపోవడం బాధితులకు ఇబ్బందికరంగా మారింది ఇప్పటికైనా జరిగిన సంఘటన లో గాయాలపాలై కాళ్లు తోలగించిన బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పించడంతోపాటు కృత్రిమ అవయవాలు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు ఎవరైనా బాధితులకు ఆర్థిక సహాయం అందించే క్రమంలో కృతిమ కాలు కోసం ఈ ఫోన్ నెంబరు 7729042096కు ఫోన్ పే గూగుల్ పే చేయగలరని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

కారేపల్లి,మార్చి 11, ప్రభాతవార్త :

రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు పరచాలని ఏఐకేఎంఎస్ కార్యదర్శి వై. ప్రకాష్ సోమవారం రైతు కూలీలతో నిరసన చేపట్టారు సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ గోవిందు తండాలో మిర్చి రైతులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఎంఎస్పి కనీస మద్దతు ధర చట్టం ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు కింటా మిర్చికి 30 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ మిర్చి మార్కెట్లో మధ్య దళారీల దోపిడి అధిక కమిషన్ వడ్డీ వ్యాపారం అరికట్టాలని సూచించారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తూ కనీస వేతన చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బి, వీరు, బానోత్ రత్న బానోత్ శాంతి సుజాత బి కవిత దివ్య మహేష్ అరుణ్ జ్యోతి, బీజాక్లి రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు

కారేపల్లి,మార్చి 11, ప్రభాతవార్త :

ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వచ్చారు కారేపల్లి మండల కేంద్రానికి చెందిన టిపిసిసి మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల భద్రాచలం వెళ్లి, అక్కడ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపి బహిరంగ సభలో పాల్గొన్నారు.

అమ్మవారికి బంగారు ఆభరణం బహుకరణ

కారేపల్లి, మార్చి 11, ప్రభాతవార్త :

కోరిన కోరికలు తీర్చే కోట మైసమ్మ తల్లి తమకు ఎల్లవేళలా అండగా ఉంటూ కష్టసుఖాలు గ్రహించిన అమ్మవారు మా ముటుంబాలకు భరోసాగా నిలిచి కోరికలు తీర్చిన కోట మైసమ్మకు తమ వంతు ఉడత భక్తిగా ఖమ్మం కు చెందిన నాగేశ్వరరావు పద్మజా దంపతులు సోమవారం ట్రస్ట్ చైర్మన్ కు ఆలయ ప్రాంగణంలో పుస్తెలతాడు ఆభరణం అందజేశారు .ఉసిరికాయపల్లి గ్రామంలో వేంచేసియున్న కోట మైసమ్మ అమ్మవారికి ఆలయ పూజారి కైలాస్ శర్మ దాతల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం దాతలు అందజేసిన పుస్తెలతాడును ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పచ్చ పట్టాభి రామారావు కు అందజేశారు. ఖమ్మం జిల్లా వాస్తవ్యులు పసుమర్తి నాగేశ్వరరావు పద్మజ దంపతులు రూ.1,19,030 విలువగల పుస్తెలతాడును ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభికు అందజేశారు, పట్టాభి రామారావు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కోట మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉంటాయని భక్తులు తాము కొరిన కోర్కెలు తీరడంతో మొక్కుల రూపంలో అమ్మవార్లకు చెలించుకోవడం తమ భక్తి మార్గానికి నిదర్శమని రూపంలో అమ్మవార్లకు చెల్లించుకోవడం తమ భక్తి మార్గానికి నిదర్శమని అన్నారు. పసుమర్తి నాగేశ్వరరావు పద్మజా దంపతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ పట్టాభి రామారావు కార్య నిర్వహణ అధికారి కొండకింది వేణు గోపాలచార్యులు , అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ సాయిరాం శర్మ, జూనియర్ అసిస్టెంట్ మూడ్ జ్యోతి మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి సమస్యపై సమీక్షా సమావేశం

కల్లూరు, మార్చి 11, ప్రభాతవార్త

కల్లూరు మేజర్ పంచాయితీ పరిధిలో మంచినీటి సమస్య లేకుండా డ్రైనేజీ సమస్యల లేకుండా రాబోయే మూడు నెలల్లో ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా ఉండేందుకు సమీక్షా సమావేశం ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ నిర్వహించారు. మేజర్ పంచాయితీ పరిధిలోని ఖాన్‌ఖాన్‌పేట, బోడిమల్లె గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సమస్యలపై ప్రత్యేక సమావేశం గ్రామపంచాయితీ ఆవరణలో నిర్వహించారు. ప్రజలు పారిశుద్ధ్యం, మంచినీటి సమస్య ఉన్నట్లైతే వెంటనే కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కోరారు. 90324 04279 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కొండూరు కిరణ్, లక్ష్మణరావు, పొదిలి పద్మ, కార్యదర్శి కృష్ణారావు, ఎల్‌డిసి సామేలు, కోఆప్షన్ సభ్యులు కమ్లి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

కల్లూరు, మార్చి 11, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచాలని కల్లూరు రెవెన్యూ డివిజనల్ ఉపాధి హామీ అధికారులు ఏపిఓ ఫీల్డ్ అసిస్టెంట్, కార్యదర్శులకు ఆదేశాలిచ్చారు. కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామి టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31వ తేదీలోపు కూలీల సంఖ్య పెంచి లక్ష్యాన్ని పూర్తి చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్ కార్యదర్శులను కోరారు. కల్లూరు మండల పరిధిలోని 10 గ్రామ పంచాయితీలలో ఉపాధి హమీ కూలీల సంఖ్య తక్కువగా ఉన్నందున కూలీల సంఖ్య పెంచి లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. 2.92 లక్షలు పని దినాలు 31 మార్చి లోపు పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 2.8 లక్షలు పనిదినాలు మాత్రమే పూర్తిచేసినట్లు మరో 84,000 మార్చి 31 లోపు పూర్తి చేయాల్సి ఉందని, కలెక్టర్ ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఏపిఓ హేమమాలిని, జెఈ పుల్లారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలి

సత్తుపల్లి (పెనుబల్లి రూరల్), మార్చి 11, ప్రభాతవార్త

ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఎస్‌బిఐ గౌరవించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం వియం. బంజర్ ఎస్‌బిఐ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల నిధులు చట్ట విరుద్ధంగా ఎస్‌బిఐ బాండ్ల పేరుతో పోగు చేసిందని, వివరాలను వెల్లడించటానికి ఎస్‌బిఐ వత్తాసు పలకడం దురదృష్టకరమన్నారు. రాజ్యాంగ వ్యవస్థలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చాలా ఇస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తుందన్నారు. కులాల మతాల మధ్య విభేదాలను రెచ్చగొడతూ, రైతులు మధ్య తరగతి ప్రజలపై భారాలు మోపి పెట్టుబడీదారులతో మోడి ప్రభుత్వం అంటగాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి తదితరులు నాయకత్వం వహించారు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

తల్లాడ, మార్చి 11, ప్రభాతవార్త

తల్లాడలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ఎన్. చంద్రమౌళి ప్రజాప్రతినిధులు, స్పెషలాఫీసర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో నీటి ఎద్దడి నివారణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. మండలంలో ఎన్ని బోర్లు ఉన్నాయి.. ఎన్ని పనిచేస్తున్నాయి.. పనిచేయని వాటికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. సంబంధిత స్పెషలాఫీసర్లను కోరారు. సత్తుపల్లి నియోజకవర్గానికి ఎస్‌డిఎఫ్ నిధుల నుండి ఎమ్మెల్యే కోటి రూపాయలు మంజూరు చేశారని, తల్లాడ, రేజర్ల, బిల్లుపాడు గ్రామాలకు రూ. 16 లక్షలు మంజూరు చేశారని వెల్లడించారు. ఎమ్మెల్యే తాగునీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేశారని, దీంతో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, వైద్యులు డాక్టర్ రత్న మనోహర్, పంచాయితీ రాజ్ ఎఈఎం అశోక్, ఏపిఓ కోటయ్య, విద్యుత్ ఏఈ సుందర్, రాజేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ సింధు, ఎంఈఓ దామోదర ప్రసాద్, ఇతర మండల అధికారులు, గ్రామపంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఓను సన్మానించిన ప్రజాప్రతినిధులు

తల్లాడ, మార్చి 11, ప్రభాతవార్త

తల్లాడ ఎంపిడిఓ ఎన్. చంద్రమౌళిని అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఎంపిడిఓ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. అయితే ప్రజాప్రతినిధులు ఎంపిడిఓను ప్రసన్నం చేసుకోవడం కోసం సన్మానాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, దగ్గుల రఘుపతిరెడ్డి, ఏపిఓ కోటయ్య పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ప్రజలదా లేక మోడిదా...?

సుప్రీం కోర్టు తీర్పును ఎస్‌బిఐ వెంటనే అమలుచేయాలి

తల్లాడ, మార్చి 11, ప్రభాతవార్త

ఎస్‌బిఐ ప్రజలదా లేక మోడిదా..? అని, సుప్రీం కోర్టు తీర్పును ఎస్‌బిఐ వెంటనే అమలుచేయాలని, ఎన్నికల బాండ్ల వివరాలను అందించాలని, సుప్రీం కోర్టు తీర్పును నిర్లక్ష్యం చేసిన ఎస్‌బిఐ అధికారులను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు.సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి నరేంద్ర మోడి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను, న్యాయ వ్యవస్థలను అపహాస్యం చేస్తుందని, ఈ పరిణామాలకు ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోడి వ్యాఖ్యలే ఉదాహరణ అని అన్నారు. ఎస్‌బిఐ బాండ్ల వివరాలు తమ వద్ద లేవని మార్చి ఆరవ తేదీన సమర్పించాల్సిన వివరాలను చివరి రోజున గడువు పెంచాలని కోరటం వెనుక కేంద్ర ప్రభుత్వ హస్తం ఉందన్నారు. ఎస్‌బిఐ ప్రజలదా లేక మోడిదా అని ప్రశ్నించారు. ఎస్‌బిఐలో అనేక మంది ప్రజల డబ్బులు బ్యాంకుల్లో ఉన్నాయని, ఈ విధంగా వివరాలు లేవని తెలియజేయడంతో భవిష్యత్తులో ప్రజలకు గ్యారంటీ లేక ఎస్‌బిఐపై నమ్మకం పోతుందని, ఇప్పటికైనా స్పందించే వెంటనే వివరాలను ప్రజలకు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, సోదా హనుమంతరావు, అనుమల కృష్ణయ్య, యాస వెంకయ్య, గరిడేపల్లి రామకృష్ణ, కోటగిరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అతిధి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

సత్తుపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులకు తాత్కాలిక ప్రాతిపాదిక నియామకాల కోసం అతిధి అధ్యాపకుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమిషన్ ఉత్తర్వుల మేరకు 2023 -2024 విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో ఇంగ్లీష్ (01) పోస్టుకు అతిధి అధ్యాపకుల నియామకానికి ఈనెల 14 ఉదయం 10 గంటల నుండి ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా చేపట్టనున్నట్లు తెలియజేశారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్ట్ పిజిలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. నెట్/సెట్/పిహెచ్‌డి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 13-03-2024 సాయంత్రం 4. గంటలలోగా తమ పూర్తి బయోడెటా మరియు ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో కళాశాలకు హాజరుకావాలని ప్రిన్సిపల్ డా. విజయ్ కుమార్ కోరారు. వివరాలకు 9440476739, 9490065497 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఉపాధిహామీ కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలి

సత్తుపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:

ఉపాధి హామీ కూలీలకు వేతనాలు వెంటనే చెల్లించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాల వద్ద కూలీలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సత్తుపల్లి మండల పరిధిలోని కాకర్లపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా మండుటెండల్లో ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారని, కూలీ డబ్బుర ఉపాధి కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.పని ప్రదేశాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని, బడ్జెట్‌లో నిధులు తగ్గించి మోడీ కూలీలను మోసం చేశారని, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిత్యవసర సధరలు విపరీతంగా కూలీలు నానా అవస్థలు పడుతుంటే చెల్లించాల్సిన డబ్బులు కూడా చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అలాగే ఉపాధి పనుల ప్రదేశాలలో కనీస మౌలిక వసతులు త్రాగునీరు, టెంట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ సౌకర్యం కల్పించాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామలక్ష్మీ, వెంకటేశ్వర ప్రసాద్, నేలమ్మ, సత్యవాణి, హరి వెంకట్, సత్యవతి, పార్వతి, వెంకట లక్ష్మీ, రాములు, వెంకన్న, కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ

తిరుమలగిరి, మార్చి 11, ప్రభాతవార్త:

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో ఎస్సికాలనీ తొండ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటుబుక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య కోశాధికారి గాదరబోయిన సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

పండితాపురం పశువుల సంత వేలం వాయిదా

సంత ప్రాంగణంలో భారీ పోలీసు బందోబస్తు

కామేపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలంను సంత ప్రాంగణంలో జిల్లా పంచాయితీ అధికారి అనుమతితో ఎంపిడివో,పంచాయితీ ప్రత్యేక అధికారి జి.రవీందర్ అధ్యక్షతన సోమవారం ప్రారంభించారు.పాట పాడుటకు డబ్బులు డిపాజిట్ చేసిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన బానోత్ నరసింహానాయక్, బోడా శ్రీను, భూక్యా వీరన్న,బిఆర్ఎస్ పార్టీకి చెందిన ధరావత్ నాగేశ్వరరావులు పాటలో పాల్గొన్నారు.అయితే గత సంవత్సరం ధరావత్ నాగేశ్వరరావు రూ.2,39,50,000 లకు వేలం పాట పాడి సంతను దక్కించుకున్నారు.ఈ ఏడాది వేలం పాట మద్దతు ధరను రూ.2,40,11,840లుగా జిల్లా ఉన్నతాధికారులు నిర్ణయించడంతో వేలం పాటను ఆరంభించారు.కాగా దారావత్తు సొమ్మును చెల్లించిన పాటదారులు పాట పాడేందుకు ముందుకు రాలేదు.మద్దతు ధరను ఎక్కువగా నిర్ణయించడంతో తమకు పాట పాడితే నష్టం వస్తుందని వాపోయారు.ఈ నేపధ్యంలో తక్షణమే మద్దతు ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు.దీంతో అధికారులు సంత వేలం పాటను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.కాగా గ్రామంలో ఎటువంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా సింగరేణి రూరల్ సిఐ బి.తిరుపతిరెడ్డి,స్థానిక ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.144 సెక్షన్ అమలు చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం డిఎల్‌పివో కె.ప్రభాకర్‌రావు,ఎంపివోలు జివిఎస్,పి.రాజా రావు, కె.శ్రీనివాసరెడ్డి,మండల పరిషత్ సిబ్బంది మైలవరపు సాంబశివరావు,ఏవి సత్యనారాయణచారి,పంచాయితీ కార్యదర్శులు గుగులోత్ నెహ్రూ,పెండ్ర అనిల్‌కుమార్,రవికుమార్,లావుడ్యా రాజేష్,మాలోత్ సురేష్,ధారావత్ రమేష్,మాలోత్ రాజ్‌కుమార్,తంబళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కామేపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని కొత్తలింగాల విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని పాతలింగాల ఫీడర్ లోని పాతలింగాల, కొత్తలింగాల,పింజరమడుగు,బద్దుతండా గ్రామాలలో మంగళవారం ఉదయం 7గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతుందని ఏఈ ఎన్.శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఈ విషయాన్ని గృహ,వ్యవసాయ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.చెట్ల కొమ్మలు తొలగింపు,లైన్ల మరమ్మత్తులు నిర్వహిస్తున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

అంగన్‌వాడీలకు పనిభారం తగ్గించాలి

కామేపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:

ప్రభుత్వం అంగన్‌వాడీలకు పనిభారం తగ్గించాలని అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కామేపల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలుదుగ్గి పాపారాణి డిమాండ్ చేశారు.సిసి కెమెరాలు,బయోమెట్రిక్ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు.అంగన్‌వాడీల సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ మంగళవారంనిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం కోరుతూ సోమవారం ప్రచారం నిర్వహించారు.సిడిపివో ఎన్.దయామణిని కలిసి సమస్యలనువిన్న వించారు.అనంతరం పాపారాణి మాట్లాడుతూ యాప్‌లు పని చేయని ఫోన్లు డిడబ్ల్యుకు ఇస్తామని తెలిపారు.మే నెల మొత్తం అంగన్ వాడి టీచర్స్,హెల్పర్స్ కు ఒకే సారివేసవి సెలవులు ఇవ్వాలని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.స్వరూప, టి.పద్మావతి,ఎన్.అహల్య, జి.నాగమణి, పి.జ్యోతిలక్ష్మి, జి.ఝన్సీ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించండి

నేలకొండపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:

నేలకొండపల్లి ప్రభుత్వ కమ్యూనిటి హెల్త్ సెంటర్ నందు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపల్లి సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్‌కు ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో హస్పిటల్ లోని కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు వినతిపత్రం అందచేసారు. అనంతరం ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ప్రభుత్వ రంగాలలో పని చేసే కార్మికులకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని ఆయన అన్నారు. కనీసవేతన చట్టంను అమలు చేసి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు నెలకు రూ.21వేలు వేతనంగా ఇవ్వాలని, హస్పిటల్‌లో పని చేసే కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని, పిఎఫ్,ఇఎస్ఐ, ఉద్యోగభద్రత, నెలకు నాలుగు సెలవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా అధ్యక్షుడు గోసు పుల్లయ్య, కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, యూనియన్ నాయకులు ఎల్.హీరాలాల్, జి.ఆనంద్, జే.సుజాత, కమలమ్మ, పి.వీరకుమారి, టి.అనిత తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు హరి శ్రీనివాస్‌కు సన్మానం

నేలకొండపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:

నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉత్తమ ఉపాధ్యాయుడు హరి శ్రీనివాస్‌కు ఆపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలు కప్పి పూలబోకేలను అందచేసి ఘనంగా సన్మానించారు. పాఠశాల పైఎంతో మక్కువ కల్గిన ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాస్ అమెరికాలో పాఠశాల విద్య అమలు తీరును పరిశీలించేందుకు వెళ్ళి తిరిగి స్వదేశానికి వచ్చిన సందర్భంగా సోమవారం సింగారెడ్డిపాలెం పాఠశాల నందు ఉపాధ్యాయులు ఈ సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగారెడ్డిపాలెం ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, ఫణికుమారి, పద్మజ, సూర్యకుమారి, లక్ష్మీప్రసన్న, ప్రియాంక, రజని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకు డాక్టరేట్‌లు ప్రధానం

నేలకొండపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:

నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన వాణిజ్యశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.మాధవరావు, వృక్షశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాస్ (పిహెచ్‌డి) డాక్టరేట్ అవార్డులు పొందినట్లు ఆకళాశాల ప్రిన్స్‌పాల్ ఆలేటి పరంజ్యోతి సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఎన్.మాధవరావు 'సస్టెనబుల్ బిజినెస్ ప్రాక్టీస్ అండ్ ఫైనాన్షియల్ పర్ఫార్మెన్స్ యాన్ ఎంపిరికల్ స్టడీ ఆఫ్ లిస్టెడ్ కంపెనీస్' అనే పరిశోధనాత్మక గ్రంధాన్ని సమర్పించారు. అలాగే, వృక్షశాస్త్ర విభాగంలో సిహెచ్ శ్రీనివాస్ 'ఇధనో బొటానికల్ స్టడీస్ ట్రెడిషనల్ ప్లాంట్ యూజెస్ అండ్ ఇండిజనస్ నాలెడ్జ్' అనే పరిశోధనాత్మక గ్రంధాన్ని సమర్పించారు. ఇరువురు సమర్పించిన పరిశోధనాత్మక గ్రంధాలకు రాజస్థాన్ సన్‌రైజ్ యూనివర్సిటీ డాక్టరేట్‌లను ప్రధానం చేసారని చెప్పారు. ఇక్కడి ప్రభుత్వ కళాశాలలో పని చేస్తున్న ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకు డాక్టరేట్‌లు రావడం పట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

నేలకొండపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:

ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం నేలకొండపల్లి లోని ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచ్ ముందు ధర్నా నిర్వహించారు. అంతకు ముందు స్థానిక రావెళ్ళ భవన్ నుంచి వారు ప్రదర్శనగా ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచ్ వరకు ప్రదర్శనగా వెళ్ళి నినాధాలు చేస్తూ ధర్నా చేసారు. ఎలక్ట్రోరల్ బాండ్‌ల వివరాలను ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు బహిర్గతం చేయాలని, బ్యాంక్ అధికారులు జాప్యం చేయవద్దని, కేంద్ర బిజేపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని వారు నినాధాలు చేసారు. అనంతరం ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్‌కు వారు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, రచ్చ నర్సింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, సామాల మల్లిఖార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

నేలకొండపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్, నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి వెల్లడించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పధకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. జిల్లా పరిషత్ 15వ ఫైనాన్స్ క్రింద మంజూరైన రూ.11లక్షల 50వేలు వ్యయంతో ఆచార్లగూడెం గ్రామం నందు సోమవారం నూతనంగా నిర్మించనున్న సైడ్‌డ్రయిన్ నిర్మాణ పనులకు ఆమె కొబ్బరికాయ కొట్టి శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఆచార్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి భైరం దినేష్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ మాగం సైదులు, గ్రామ పెద్దలు మారుతి గోపి, కొలికపొంగు సీతారాములు, మల్లేశం, పాలకుర్తి పాపమ్మ, లిక్కి మద్దిరాజు, పులిమి వీరారెడ్డి, దేవరపల్లి రమణమ్మ, మారుతి గోవిందు, లిక్కి వెంకటేశం, మారుతి కోటయ్య మారుతి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన సదస్సు

తిరుమలగిరి, మార్చి 11, ప్రభాతవార్త

ఈ నెల 11వ తేది నుండి 24వ తేది వరకు నిర్వహించే (ఎల్.సి.డి.సి) కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమం తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ ప్రతి ఇంటింటికీ ఆశ కార్యకర్తలు వెళ్ళి స్పర్శ లేని రంగు మచ్చలను గుర్తించి ఎవరైన నిర్ధారణ అయినట్లయితే వారికి యం.డి.టి చికిత్స ద్వారా వైద్యం అందిచినట్లయితే కుష్ఠు వ్యాధి నుండి పూర్తిగా నయం అవుతుందని ఆమె తెలిపారు లేని పక్షంలో అంగవైకల్యం ఏర్పడుతుందని ఆమె అన్నారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని ఆమెకోరారు.

ముస్లిం సోదరుల పవిత్ర మాసం ఆరంభం

నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

ఖమ్మం కల్చరల్,మార్చి11 ప్రభాతవార్త:

మానవతకు పరిపూర్ణ అర్థాన్ని బోధిస్తూ ,మనిషి ప్రేమమూర్తిగా మనుగడ సాగించాలన్న జీవిత సత్యాన్ని చాటిచెప్పే రంజాన్ పర్వదినం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనది.ఇస్లాం కాలమాన ప్రకారం రంజాన్ నెలవంక దర్శించిన తర్వాత రోజు నుంచి ఈ పవిత్ర మాసం ప్రారంభమౌతుంది.ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలను పాటిస్తారు.ఎక్కువ సమయం దైవారాధనలో ఉంటారు.ఎంతో పవిత్రత కల్గిన రంజాన్ మాసం మంగళవారం నుంచి ప్రారంభం కానున్నది.మానవాళికి ముక్తి మార్గాన్ని చూపించేందుకు దైవం పంపిన పరమ పవిత్రమైన "ఖురాన్" గ్రంధం అవతరించిన మాసమిది.అందుకే ఈ మాసానికి అత్యంత ప్రాధాన్యం ఉంది. ఆత్మ ప్రక్షాళన త్రికరణ శుద్ధితో ఉపవాసం ఉండడమే ఏకైక మార్గమని బోధించిన దేవుని ఆదేశానుసారం సోమవారం వారం సాయంత్రం నెల పొడుపును చూసిన తరువాత మంగళవారం సూర్యోదయ సమయంలో జరుపుకునే "సవారీ" తో ఉపవాసాలు ప్రారంభమవుతాయి. ఈ ఉపవాస వ్రతాన్నే "రోజా" అంటారు. నియమానుగుణంగా సాగే నమాజులు పవిత్ర రంజాన్ మాసంలో దైవసాన్నిధ్యానికి సోపానాలు. ఈ ఉపవాసాల వలన మానవళి చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం లభిస్తుంది. ఆకలి కోసం అలమటించే అన్నార్తుల బాధలను స్వయంగా అనుభవించడమే ఈ ఉపవాసాల ఉద్దేశం.దీని వల్ల ఉపవాసం ఉన్న వారిలో సాటివారి పట్ల సానుభూతితో పాటు దైవచింతన కూడా కలుగుతుందని భావన. ఈ నెల రోజుల పాటు రాత్రి వేళ "తరావీహ్" నమాజును నిర్వహిస్తారు. ప్రతి వంద రూపాలయలకు రెండున్నర రూపాయల చొప్పున పేదలకు "జకాత్" పేరుతో దానం చేస్తారు. "పిత్రా" రూపంలో పేదలకు గోధుమ పిండిని దానం చేస్తారు. జకాత్,పిత్రాల పేరుతో అన్నార్తులకు వితరణ చేయడం పుణ్యానిస్తుంది. మమమ్మద్ ప్రవక్త బోధించిన నియమాలను అనుసరించి ప్రతి రోజు సూర్యోదయంలో జరిపి "సవారీ" నుండి సూర్యాస్తమం వరకు జరిపి "ఇఫ్తార్ వరకు మంచి నీళ్ళను సైతం తీసుకోకుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. అతిథులు,అభ్యాతుల సాంగత్యంలో సవారీలు ఇఫ్తార్లు జరుపుకుంటారు. ఉపవాస వ్రతాలను ఆదరించడం వల్ల మనుషుల్లో వారి వారి దైనందిన జీవితాల్లో తప్పకుండా మార్పులు సంభవిస్తాయి. గతం కంటే వారు ఎంతో పవిత్రంగా, శాంతికాముకులుగా పరివర్తన చెందుతారు. స్త్రీ పురుషులందరు ఉపవాస వ్రతాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించిన భగవంతుడు చిన్న పిల్లలకు ,వృద్ధులకు, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో స్త్రీలకు, వ్యాధి గ్రస్తులకు కొన్ని మినహాయింపులు ప్రసాదించాడు. వీరందరికి ఉపవాస వ్రతం నుంచి మినహాయింపు ఉంది. "తరావీహ్" నమాజులు పాపాలను పాండ్రోల్ క్రతువులు "పటేఖదర్" ఇదే నెలలో వచ్చే పుణ్యదినం. రంజాన్ మాసం ప్రారంభం అయ్యాక 27వ రోజు పటేఖదర్‌ను జరుపుతారు. ఆ రోజు రాత్రంతా మెలుకువతో ఉండి ప్రార్థనలు జరిపితే వెయ్యి నెలల పాటు ప్రార్థనలు జరిపినట్లు లెక్క మళ్ళీ నెల రోజులకు నెల పొడుపును చూసేంత వరకు ఇవి కొనసాగుతాయి. ఉపవాసాలు ముగిసిన తర్వాత రోజు రంజాన్ పండగ జరుపుకుంటారు. ఆ రోజు ఈద్గాల, మసీదుల వద్ద సామూహిక నమాజులు నిర్వహిస్తారు. ఉపవాసాలు ఉన్న వారికి ప్రత్యేకంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తారు. ఈ విందులో అందరు మతస్థులూ పాల్గొంటారు. కేవలం ఆహారం తీసుకోకపోవడమే ఉపవాస లక్షణం కాదు. ఆహారంతో పాటు వారు చెడు ప్రవర్తనకు ,చెడు చేష్టలకు కూడా దూరంగా ఉంటారు. ఆ లక్ష్యాన్ని ప్రతి సోదరుడూ గుర్తెరిగి దీక్ష వహిస్తాడు. కాబట్టి వారిలో దైవ భీతితో కూడిన నిస్వార్థపరత్వం పెంపొంది ఆత్మ శుద్ధి చేసుకుని భగవంతుని దీవెనలు పొందుతారు.

-నోరూరించే రంజాన్ వంటకాలు-

ఖమ్మం నగరంలో రంజాన్ సందర్భంగా వీధుల్లో సందడి నెలకొంది. రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించిన షాపుల్లో నోరూరించే కనువిందు చేస్తున్నాయి. రంజాన్ మాసంలో అందరికి గుర్తోచ్చే ఆహారం అందున గుర్తుండిపోయేది. హలీమ్ కేవలం మహమ్మదీయులే కాదు అన్ని మతాల వారు దీనిని ఇష్టపడతారు. కబబా, శవర్మ బిర్యాని, పునఫా, జిలేబి మొదలైన ఆహారాల గురించి కూడా ఈ మాసం ప్రత్యేకత చెప్పుకోవాలి.ఇఫ్తార్ అయిందంటే మసీదుకు వెళ్ళి ఉపవాస దీక్షలను విరమిస్తునప్పుడు ఖర్జూరను ముందుగా తిని ఆ తరువాత తాజా పండ్లను,సమోసాలు,రొట్టెలు భుజిస్తారు. నగరంలో రైల్వేస్టేషన్ దగ్గర వెలసిన హలీమ్ హోటళ్లలో సందడి నెలకొంది.

సామరస్యమే సమాజానికి రక్షణ కవచం

ప్రతి పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

క్రై ం ఖమ్మ ం, మార్చి11, ప్రభాతవార్త:-

సామరస్యమే సమాజానికి రక్షణ కవచం లాంటిదని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు.రంజాన్ పర్వదిన పండుగ సందర్భంగా సోమవారం పోలీస్ కమీషనర్ ముస్లిం మత పెద్దలతో సమావేశం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా ఖమ్మం పోలీస్ కమీషనరేట్ ఉందని పేర్కొన్నారు.అన్ని మతాల కులాల వారు సోదర భావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు.మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని అదే సూ ్ఫర్తితో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు.మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని గ్రహించాలన్నారు.ముస్లిం సోదరి సోదరులకు పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని,ప్రార్థనలు చేసే సమాజ్ సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఏ సమస్య వచ్చినా స్పష్టంగా మత పెద్దలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.రంజాన్ మాసంలో చిన్న నుంచి పెద్దల వరకు దైవ నామస్మరణతో ఉంటారని,నెలరోజులపాటు జరిగే ఈ పవిత్ర మాసాన్ని దృష్టిలో ఉంచుకుని రంజాన్ మాసంలో ముస్లిం మత పెద్దలతో మరియు పోలీసులు కలిసి ఒక పీస్ కమిటి ఏర్పాటు చేయాలని సూచించారు.రంజాన్ మాసంలో సాయంత్రం రోజు విడిచే సమయానికి ఎక్కడ కూడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు.పట్టణంలో గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అన్ని మతాల పండుగలను ఇతర మతాల వారు గౌరవించి ప్రతి పండుగను సోదరభావంతో జరుపుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అర్డర్ జి.ప్రసాదరావు, ఎస్‌బి ఏసిపి ప్రసన్నకుమార్,ముస్లిం మత పెద్దలు మహమ్మద్ అజిజ్ జామ మసీద్, ఎస్‌డి షబ్బీర్ కుబా,మహబూబుల్ అలీ,హాఫీజ్,ఇస్మాయిల్ మోమినాన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనలో గాయపడ్డ భద్రాచలం ఏఎస్పీ

-హైద్రాబాద్ ఆసుపత్రికి తరలింపు

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనలో భాగంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ తీవ్రంగా గాయపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ళ పథకం ప్రారంభోత్సవ వేదుకకు సీఎం సోమవారం హాజరయ్యేందుకు భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంకు వచ్చే సందర్భంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సీఎం కాన్వాయి ప్రధాన గేటు వద్దకు రాగానే ఏఎస్పీ అక్కడ విధులు నిర్వహిస్తూ కాస్తా ముందుకు సాగారు. ఈ లోగా వెనకాల వచ్చిన ఎస్కార్ట్ వాహనం అకస్మాత్తుగా ఏఎస్పీని ఢీ కొంది. ఒక్కసారిగా ఏఎస్పీ పైకి లేచి కిందపడ్డారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు చెందిన ఎస్కార్ట్ వాహనంగా తెలిసింది. గాయపడ్డ ఏఎస్పీని సమీప భద్రాచలం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సలు చేయించిన అనంతరం వైద్యుల సూచనల మేరకు ఆయనను హైద్రాబాద్‌కు తరలించారు. స్వల్పగాయాలు తప్ప పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలిసింది.

ఇదేం దౌర్భాగ్యం

విద్యార్థులా.. పనిమనుషులా..

చదువుకోడానికి వస్తే తరగతి గదులు కడిగిస్తున్న ఉపాధ్యాయులు

మరుగుదొడ్లు సైతం క్లీన్ చేయాల్సిందే..

ఉపాధ్యాయుల తీరుపై మండిపడుతున్న గ్రామస్తులు

పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

చింతకాని, మార్చి 11, ప్రభాతవార్త

విద్యార్థులకు విద్య నేర్పి భవిష్యత్ తరాల్లో ఉన్నత స్థాయిలో నిలిచేందు కృషి చేయవలసిన ఉపాధ్యాయులే వారిని పని మనుషులుగా వెట్టి చాకిరి చేయిస్తూ మరుగుదొడ్లు , తరగతి గదులు కడిగేందుకు స్కూల్‌కు వచ్చేలా తయారు చేసి వారానికి మూడు సార్లు విద్యార్థుల చేత తరగతి గదులు కడిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి మండల పరిధిలోని తిమ్మినేని పాలెం జడ్పిఎస్ఎస్ హైస్కూల్‌లో చోటు చేసుకుంది.

వివరాల మేరకు మండల పరిధిలోని తిమ్మినేనిపాలెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉంది. ఈ పాఠశాలకు తిర్లాపురం, తిమ్మినేని పాలెం గ్రామాలతో పాటు సీతంపేట నుంచి కూడా కొంతమంది విద్యార్థులు చదువుకునేందకు వస్తుంటారు. విద్యను బోధించే ఉపాధ్యాయులు విద్యార్థులను పని మనుషుల్లా మారినచ వారితో వెట్టి చాకిరి చేయిస్తున్నారని పలువురు మండి పడుతున్నారు. తరగతి గదులు కడగడమే కాకుండా మరుగుదొడ్లలో ఉపాధ్యాయులకు నీళునల పెట్టే దగ్గర నుంచి వాటిని శుభ్రం చేసే వరకు కూడా మొత్తం విద్యార్థులే దగ్గరుండి చూసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందంటే ఉపాధ్యాయుల బరితెగింపు ఏ స్థాయిలో ఉందో చూస్తే అర్థం అవుతుంది. ఇంత దుర్మార్గమైనటువంటి చర్యలకు పాఠశాల ఉపాధ్యాయులు పాల్పడుతున్నా జిల్లా అధికార యంత్రాంగం ఏం చేస్తుందో విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా కొందరు ఆకతాయిలు వెకిలి చేష్టలు, పాన్‌పరాగ్, గుట్కాలు, మద్యం సీసాలు వంటివి గదుల్లో పడేస్తే వాటిని విద్యార్థులే మద్యం సీసాలు తీసేయాలి. విద్యార్థులతోనే గుట్కాలు ఊసిన చోట శుభ్రంగా కడిగి తుడిస్తేనే ఉపాధ్యాయులు పాఠాలు చెప్పే పరిస్థితి నెలకొందని, ఇలాంటి చర్యలకు ఉపాధ్యాయులు పాల్పడడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా స్కూల్లో ఎటువంటి రక్షణ ఆధారం లేకపోవడంతో గ్రామంలో కొందరు యువకులు చీకటి కార్యకలాపాలకు నిలయంగా మార్చుకుని చీకటి వ్యాపారాలు కేంద్రబిందువుగా ఏర్పాటు చేసుకున్న పరిస్థితి లేకపోలేదు. ఏదేమైనా ఇప్పటికైనా విద్యార్థుల చేత పని మనుషుల్లా పనులు చేయిస్తున్న ఉపాధ్యాయులపై కొరఢా ఝుళిపించి చర్యలు తీసుకుని ఉన్నత విద్యకు బాటలు వేయాలని పలువురు కోరుతున్నారు.